APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com



**ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే అరెస్టులు** 2లో



## విలేకరులు కావలెను!

ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ నిజాలను నిర్భ-యంగా చెబుతున్న 'నీలగిరివార్త' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో విలేకరులు కావలెను. ఆసక్తి ఉన్న వారు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.


- ఎడిటర్, నీలగిరివార్త.

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 06-12-2024 | సంపుటి : 15 | సంచిక : 149 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి

# రేవంత్ సర్కార్.. బార్డర్ పాస్!

## కాంగ్రెస్ పాలనపై 35శాతం మందే సంతృప్తి






- కేసీఆర్ ప్రభుత్వానికి ఇప్పటికీ ఆదరణే
- బీఆర్ఎస్ పాలనకు 44శాతం మార్కులు
- కాంగ్రెస్ ఏడాది పాలనపై 'వోటా' సర్వే
- ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ పట్ల తగ్గని క్రేజ్
- రేవంత్‌కు వ్యక్తిగతంగా 25శాతం మార్కులే!
- రాష్ట్రంలో పాలన బాగోలేదన్న 30శాతం మంది
- చెత్తగా ఉందని 12 శాతం మంది ప్రజలు
- ఆసక్తిగా మారిన 'వోటా' సర్వే ఫలితాలు

**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనపై ఓటా అనే సంస్థ నిర్వహించిన సర్వేలో పలు ఆసక్తికర అంశాలు వెలుగు చూశాయి. రేవంత్ రెడ్డి పాలనకు ఎన్ని మార్కులు వేస్తారని ప్రశ్నించగా తెలంగాణలో ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి నాయకత్వాన కాంగ్రెస్ ప్రభుత్వం తన పాలనకు ఏడాది పూర్తి చేసుకుంటున్నది. ఈ ఏడాది కాలంలో కాంగ్రెస్‌ప్రభుత్వం సాధించిం దేంటి? చేయ-లేక పోయిన దేంటి? ముఖ్యమంత్రి పని తీరు ఎలా ఉన్నది? అనే పలు అంశాలపై వాయిస్ ఆఫ్ తెలంగాణ అండ్ ఆంధ్రా (వోటా) అనే సంస్థ సర్వే చేసింది. ఈ సర్వేలో పలు ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. 2024 నవంబర్ 25 నుండి డిసెంబర్ 4 వరకు తెలంగాణ వ్యాప్తంగా ఈ సర్వే నిర్వహించారు. సింపుల్ రాండమ్ విధానంలో చేసిన ఈ సర్వే కోసం 1677 శాంపిల్స్ సేకరించారు. వీరిలో 57% పురుషులు, 43% శాతం మహిళలు ఉన్నారు. పని ఆధారంగా నిరుద్యోగులు, రైతులు, కూలీలు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులు, గృహిణులు, కార్మికులు, పెన్షనర్లు, చిరువ్యాపారుల



అభిప్రాయం సైతం సర్వే సంస్థ సేకరించింది. 18 ఏళ్ల నుంచి 65 ఏళ్లు ఆ పైన వారి వరకు సర్వేలో పాల్గొన్నారు. ఏడాది కాంగ్రెస్ పాలన ఎలా ఉంది? ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరిస్తున్నారా? కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు అవుతాయని అనుకుంటున్నారా? జీతాలు, పెన్షన్లు సకాలంలో వస్తున్నాయా? సీఎంగా రేవంత్ రెడ్డికి ఎన్ని మార్కులు వేస్తారు? ఇలాంటి అంశాలతో పాటు కులగణ,కుటుంబసర్వే అవసరమా? హైడ్రా మీ ప్రాంతానికి రావాలా? రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ ఓటు ఎవరికి?అనే ప్రశ్నలను సర్వే సందర్భంగా అడిగారు. ఈ సందర్భంగా ప్రజల పలు కీలక వ్యాఖ్యలను కూడా సర్వే సంస్థ తన రిపోర్టులో పొందు పరిచింది. ప్రజా వాణి దరఖాస్తులను పరిష్కరిస్తున్నారా?అన్న ప్రశ్నకు అవునని

మిగతా 2వ పేజీలో...



**కాంగ్రెస్ పార్టీకి షాక్!**

హరీశ్‌రావు అరెస్టుపై హైకోర్టు స్టే విధింపు

# అరెస్టులు.. హైడ్రామా!



- పోలీసుల తీరుపై గులాబీ నేతలు గుస్సా
- ఎమ్మెల్యే పాడి అరెస్ట్‌పై బీఆర్ఎస్ మండిపాటు
- విధులకు ఆటంకం కలిగించారనే కారణంపై కేసు
- హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, రాకేశ్‌రెడ్డి సైతం ఠాణాకు
- పోలీస్ వాహనాలకు అడ్డుపడిన బీఆర్ఎస్ శ్రేణులు
- గచ్చిబౌలి పీఎస్ పరిధిలో గందరగోళ పరిస్థితులు
- పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- బీఆర్ఎస్ నేతలను విడుదల చేయాలని డిమాండ్
- కౌశిక్‌రెడ్డి అరెస్ట్‌ను ఖండించిన దాసోజు శ్రవణ్

**బ్యూరోచీఫ్- నీలగిరివార్త :**
బీఆర్ఎస్ నేతలు వర్సెస్ పోలీసులుగా హైదరాబాద్‌లో గురువారం హైడ్రామా కొనసాగింది. హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్ట్‌తో పరిస్థితులు ఒక్కసారి వేడెక్కాయి. పాడితోపాటు బీఆర్ఎస్ నేతలు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, రాకేశ్‌రెడ్డిని సైతం పోలీసులు అదుపులోకి తీసుకోవడం మరింత ఉద్రిక్తతలకు దారి

మిగతా 2వ పేజీలో...

## అరెస్ట్‌లపై కవిత గరం

- వెంటనే విడుదల చేయాలని డిమాండ్
- గచ్చిబౌలి పీఎస్ హరీశ్‌తో ములాఖత్



2లో

## కౌశిక్ రెడ్డిపై తప్పుడు కేసు!



2లో

- పోలీసుల తీరుపై బీఆర్ఎస్ నేత దాసోజ్ మండిపాటు
- ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన నేతపై కేసు పెట్టడంపై గరం

# మళ్లీ కండువల మార్పిడి!




- మరోసారి తెలంగాణలో వలసలకు తెరలేపిన కాంగ్రెస్
- మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యేను చేర్చుకున్న అధికార పార్టీ
- బీజేపీ, బీఆర్ఎస్ నుంచి వచ్చిన వారికి కాంగ్రెస్‌లోకి ఆహ్వానం
- ఇరువురు నేతల ఘర్ వాపసీతో రెండు పార్టీల్లో హాట్ టాపిక్
- తర్వాత హస్తం గూటికి చేరబోయేది ఎవరన్న చర్చ

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణలో మరోసారి చేరికల రాజకీయం ఆసక్తిని రేపుతున్నది. త్వరలోనే మా పార్టీలోకి చేరికలు ఉంటాయని హింట్ ఇస్తున్న కాంగ్రెస్ పార్టీ తాజాగా మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యేను పార్టీలో చేర్చుకుంది. బీజేపీ నేత, ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాపురావు,బీఆర్ఎస్ నేత, కుమురం భీమ్ ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.వీరికి గాంధీ భవన్ లో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా ఎల్లుండి రాష్ట్రంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పర్యటించబో తున్న వేళ అంతకు ముందే పార్టీ మాజీ ఎంపీ కండువా మార్చడం హాట్ టాపిక్ గా మారింది.

**రెండుపార్టీల్లో హాట్ టాపిక్**

గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న సోయం బాపురావు ఆ తర్వాత బీజేపీ గూటికి చేరారు. ఆత్రం సక్కు బీఆర్ఎస్ తో జతకలిశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బోథ్ నియోజక వర్గం నుంచి పోటీ చేసిన సోయం బాపురావు ఓటమి పాలవగా

మిగతా 2వ పేజీలో...



## అవినీతి పాలనలో రేవంత్ పీహెచ్‌డీ

- బీజేపీ నేత పొంగులేటి సుధాకర్ ధ్వజం
- హామీల అమలులో విఫలమైందంటూ గరం
- కోడిని వేలాడ తీసి అన్నం తిన్నట్లుగా ఉందని ఎద్దేవా
- వంద రోజుల్లో హామీల గ్యారంటీ ఏమైందని ప్రశ్న

**బ్యూరోచీఫ్- నీలగిరివార్త :**
కాంగ్రెస్ 6 గ్యారెంటీ లపై బీజేపీ తమిళనాడు సహ ఇన్‌ఛార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి కీలక కామెంట్స్ చేసారు. అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు, వాగ్దానాలు చేశారు. 66 హామీలు, 460 వాగ్దానాలు చేశారు, అధికారంలోకి వచ్చిన మొదటి వంద రోజుల్లోనే ఈ హామీలు నెరవేరుస్తా అని స్క్రిప్ట్ రిలీజ్ చేశారు. ఇప్పుడు సంవత్సరం తర్వాత ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు

మిగతా 2వ పేజీలో...

# ఇందిరమ్మ ఇల్లు పేదల కల!

- ఇందిరమ్మ గృహ పథకం యాప్‌ను ఆవిష్కరించిన సీఎం రేవంత్‌రెడ్డి
- గుడి లేని ఊరు ఉండొచ్చు కానీ ఇందిరమ్మ కాలనీ లేని ఊరు లేదని వెల్లడి
- గ్రామసభల్లో ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హుల ఎంపిక ఉంటుందని ప్రకటన




**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
ఆత్మగౌరవంతో బతకాలనేది పేదల కల అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ లో జరిగిన ఒక కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం యాప్ ను ఇవాళ సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రోటీ,కపడా, ఔర్ మకాన్ అనేది ఇందిరమ్మ నినాదమన్నారు. ఇల్లు, వ్యసాయ భూమిని ప్రజలు ఆత్మగౌరవంగా భావిస్తామని పేర్కొన్నారు. అందుకే ఇందిరాగాంధీ దశాబ్దాల క్రితమే ఇళ్లు, భూపంపిణీ పథకాలను ప్రారంభించారని గుర్తు చేశారు. దేశంలో గుడి లేని ఊరు ఉండొచ్చు కానీ ఇందిరమ్మ కాలనీ లేని ఊరు లేదన్నారు. రూ. 10వేలతో ప్రారంభమైన ఇందిరమ్మ ఇళ్ల పథకం ఇవాళ రూ. 5లక్షలకు చేరుకుందన్నారు రేవంత్. ఇంటి నిర్మాణానికి ప్రతి పేదవాడికి రూ. 5లక్షల ఆర్థిక సాయం చేస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన వారికే ప్రభుత్వ ఇల్లు చెందాలనేది ఈ ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. గతంలో కేసీఆర్ రద్దు చేసిన గృహ నిర్మాణ శాఖను పునరుద్ధరించామని అంటూ తొలి దశలో 4.50లక్షల ఇళ్ల నిర్మాణానికి పరిపాలన అనుమతులు ఇచ్చాం అని రేవంత్ అన్నారు. కాగా, ఇందిరమ్మ ఇళ్ల పథకం మొబైల్ యాప్ ద్వారా శుక్రవారం నుంచి లబ్ధిదారుల పేర్లను నమోదు చేయనున్నారు. ప్రతి మండల కేంద్రంలో

మిగతా 2వ పేజీలో...

## ఆర్టీసీ అన్నలకు రుణపడి ఉంటాం!

- కార్మికుల కృషితోనే ఆర్టీసీ లాభాల బాట
- రవాణాశాఖ ప్రజాపాలన వేడుకల్లో సీఎం

2లో




## మళ్లీ వీఆర్వోల వ్యవస్థ !

- రేవంత్ సర్కారు తాజా నిర్ణయం
- వీఆర్వోల నియామకానికి కసరత్తు
- త్వరలో వెల్లడించనున్న ప్రభుత్వం
- కార్యాచరణ రూపకల్పనలో అధికారులు నిమగ్నం

2లో

## నేడు ఎర్రగొండపాలెంకు కాంగ్రెస్ లీడర్లు



- అంబేద్కర్ వర్ధంతిలో పాల్గొననున్న ముఖ్య నేతలు
- ఎర్రగొండపాలెంలో ప్రజాసమస్యలపై కార్యవర్గ భేటీ

# ప్రశ్నిస్తే కేసులు, నిలదీస్తే అరెస్టులు

- తెలంగాణ సర్కారు తీరుపై కేటీఆర్ విమర్శలు
- సూటుకేసులు వాళ్లకు అరెస్టులు మాకంటూ పోస్ట్
- కేరళ టూర్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఉపనేత

**బ్యూరోచీఫ్- నీలగిరివార్త :**
తెలంగాణలో బీఆర్ఎస్ నేతల అరెస్ట్ అవుతున్న తరుణంలోనే కొచ్చికి వెళ్లారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.కేరళలోని కొచ్చిలో జరుగుతున్న టైకాన్ కేరళ 2024 కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈరోజు ఉదయం కొచ్చికి వెళ్లారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. దీంతో బీఆర్ఎస్ నేత కౌశిక్ రెడ్డి ఇంటికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంటికి వెళ్లలేకపోయారు. కానీ తెలంగాణలో బీఆర్ఎస్ నేతల అరెస్ట్ పై కేటీఆర్ స్పందించారు. సూటుకేసులు మీకు అరెస్టులు మాకు అంటూ కేటీఆర్ సంచలన పోస్ట్ చేశారు.



ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులు పార్టీ హామీలపై నిలదీస్తే అరెస్టులు పాలనలో లోపాలను గుర్తు చేస్తే కేసులు అంటూ ఆగ్రహించారు కేటీఆర్. గురుకులాల్లో విద్యార్థుల అవస్థలను పరిశీలిస్తే కేసులు ప్రభుత్వం లాక్కుంటున్న భూములపై ఎదిరిస్తే కేసులు అంటూ ఆగ్రహించారు.

# అరెస్టులపై కవిత గరం

- వెంటనే విడుదల చేయాలని డిమాండ్
- గచ్చిబౌలి పీఎస్‌లో హరీశ్‌తో ములాఖత్

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నివాసానికి వెళ్లిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావుని నేటి ఉదయం అరెస్ట్ చేసి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో భారీ సంఖ్యలో బీఆర్ఎస్‌నేతలుకార్యకర్తలు పోలీస్ స్టేషన్ కు తరలివచ్చారు. దీంతో గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ వద్ద పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. మాజీ మంత్రి, సిద్ధిపేటఎమ్మెల్యే హరీశ్‌రావు ను విడుదల చేయాలని బీఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. ఇది ఇలా ఉంటే మ-రోవైపు కౌశిక్‌రెడ్డి, హరీశ్‌రావుకు మద్దతు తెలిపేందుకు కౌశిక్ ఇంటికి వచ్చిన ఎమ్మెల్సీ శంబీపూర్ రాజును అడ్డుకున్నారు పోలీసులు. మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి రాకేశ్‌రెడ్డిని సైతం



పోలీసులు అరెస్టు చేసి రాయదుర్గం ఠాణాకు తరలించారు. ఇక హరీశ్‌రావు, కౌశిక్‌రెడ్డిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున గచ్చిబౌలి పీఎస్‌కు చేరుకున్నారు. అలాగే బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత ఠాణాకు వచ్చారు. ఆమెను మాత్రమేఠాణాలోకిఅనుమతించారు స్టేషన్‌లో ఉన్నహరీశ్ రావునుఆమె పరామర్శించారు. జరిగిన సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ నేతలందర్నీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# కౌశిక్ రెడ్డిపై తప్పుడు కేసు!

- పోలీసుల తీరుపై బీఆర్ఎస్ నేత దాసోజ్ మండిపాటు
- ఫిర్యాదు చేసేందుకు వెళ్లిన నేతపై కేసు పెట్టడంపై గరం
- రేవంత్ రెడ్డిపై ఫిర్యాదు పట్ల ఎందుకు స్పందించలేదని ప్రశ్న

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి ఫిర్యాదు చేయడానికి డిజీపీ గారి అనుమతితో పోలీస్ స్టేషన్‌కి వెళ్లిన ఎమ్మెల్యేని అవమానించడమే కాకుండా,ఫిర్యాదు స్వీకరించకుండా, వారి మీదే కేసు పెట్టడం న్యాయ స్వతంత్రతను దిగజారుస్తున్న దారుణ చర్య. ఇంతవరకు ప్రజల తరఫున శాసనసభలో వాదిస్తున్న ప్రతినిధుల పట్ల కూడా ఈ విధంగా ప్రవర్తిస్తే, సామాన్య పౌరుల పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చని తెలిపారు శ్రవణ్. పంజాగుట్టపోలీస్ స్టేషన్‌లోఅనామక ఫిర్యాదుపై మాజీ మంత్రి హరీష్ రావు మీద వెంటనే కేసు నమోదు చేయగలిగిన పోలీసులు, అదే జాగ్రత్త



మరియు సమర్థతను సీఎం రేవంత్ రెడ్డి మీద వచ్చిన ఫిర్యాదుపై ఎందుకు చూపించలేక పోయారని శ్రవణ్ విమర్శించారు. ఇది సీఎం రేవంత్ రెడ్డి అధికారం దుర్వినియోగానికి స్పష్టమైన ఉదాహరణ.తెలంగాణలో ప్రజాస్వామ్యానికి హాని కలిగించే ఈ విధానాన్ని ప్రజలు తప్పక వ్యతిరేకిస్తారని తెలిపారు. తెలంగాణ పోలీసులు తమ రాజ్యాంగబద్ధమైన బాధ్యతను గుర్తుంచుకుని, నిష్పాక్షికంగా వ్యవహరించాలని, ప్రజాస్వామ్యానికి అనుగుణంగా న్యాయాన్ని అందించాలని హితవు పలుకుతున్నానని తమ ప్రకటనలో పేర్కొన్నారు.

# మళ్లీ వీఆర్వోల వ్యవస్థ !

- రేవంత్ సర్కారు తాజా నిర్ణయం
- వీఆర్వోల నియామకానికి కసరత్తు

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త**
అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సీఎం రేవంత్ రెడ్డి ఎన్నో సంచలన నిర్ణయాలను ప్రకటించారు. తన నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన కొనసాగిస్తునే వచ్చారు రేవంత్. ఇందులో ఒక నిర్ణయమే హైడ్రా, ఇది మాత్రం తన నిర్ణయాల్లో ఎంతో ముఖ్యంగా, కీలకంగా నిలిచింది. ఇది మూసీనది ప్రక్షాళన వంటి వ్యవహారాలు మంచి స్థానంలో నిలబెట్టాయి. ఇదిలా ఉంటే, మరోవైపు రాష్ట్రంలో మాజీ సీఎం కేసీఆర్ రద్దు చేసిన వీఆర్ఓ ఇప్పుడు తిరిగి ప్రవేశ పెట్టేందుకు సిద్ధపడుతున్నారని తెలంగాణ ఉద్యోగుల ఐకాస చైర్మన్ లచ్చిరెడ్డి మాటలతో తెలుస్తోంది. త్వరలోనే వీఆర్ఓలకు తీపి కబురు అందుతుందని ఆయన చేసిన వ్యాఖ్యలు బలం చేకూరుస్తున్నాయి. అయితే, సీఎం రేవంత్, గతంలో కేసీఆర్ రద్దు చేసిన వీఆర్ఓ పోస్టుల వ్యవస్థను మరోసారి వెలుగు తెచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అర్థం అవుతుంది. అయితే, అప్పట్లో ఈ వ్యవస్థ కారణం గా రెవెన్యూ శాఖలో అవినీతి ఎంతో పెరిగిందని ఆరోపణలు రావడంతో అప్పటి ప్రభుత్వం వివిధ శాఖల్లో సర్దుబాటు చేయడంతో ఒక కొలిక్కి వచ్చిందుకున్నారు. కాని, కేసీఆర్‌కు తీవ్ర విమర్శలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. తాజాగా, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి, మరోసారి ఈ వ్యవస్థను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టారని తెలుస్తోంది. అయితే, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలతో వీఆర్ఓలకు నేరుగా పోస్టింగ్ ఇస్తారని, మరికొన్ని పోస్టులకు ప్రత్యేక పరీక్షలు ఉంటాయిని వార్తలు వస్తున్నాయి.
ప్రస్తుతం, రాష్ట్రంలో 3,000 మంది వీఆర్ఓలు ఉండగా, మరో 8 పోస్టు భర్తీకి సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం, రాష్ట్రంలో ఉన్న10,909 రెవెన్యూ గ్రామాలకు వీఆర్వోలను నియమిస్తారని సమాచారం.

## అరెస్టులు.. హైడ్రామా!

మొదటిపేజీ తరువాయి..
తీసింది. ఉదయం పాడిని అరెస్ట్ చేసేందుకు గచ్చిబౌలి పోలీసులు కొండాపూర్‌లోని ఆయన నివాసానికి వెళ్లారు. తన విధులకు ఆటంకం కల్గించారంటూ బంజారాహిల్స్ సీఐ ఫిర్యాదుతో పాడిని అరెస్ట్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు పాడి ఇంటికి వెళ్లారు. లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, బీఆర్ఎస్ నేతల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. కాసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.
కేసు పెట్టేందుకు వెళ్లి.. కేసులో ఇరుక్కుని...
పాడి కౌశిక్‌రెడ్డి బుధవారం బంజారాహిల్స్ పీఎస్‌కు వెళ్లారు. తన ఫోన్ ట్యాపింగ్ అవుతోందని ఫిర్యాదు చేద్దామనుకున్నారు. అయితే, స్టేషన్‌లో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తెలుస్తోంది. దీంతో పాడి, అతని అనుచరులు కొంత హంగామా చేసినట్లు తెలుస్తోంది. అదే గురువారం అతని మెడకు చుట్టుకున్నట్లు తెలుస్తోంది. తన విధులకు ఆటంకం కలిగించారంటూ బంజారాహిల్స్ సీఐ.. ఎమ్మెల్యే పాడిపై ఫిర్యాదు చేశారు.

**రాజకీయ కుట్రలో భాగమే...**
పోలీసుల చర్యలను బీఆర్ఎస్ నాయకులు ఖండిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే బీఆర్ఎస్ నాయకులపైకి పోలీసులను ఉసిగొల్పుతోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాడి అరెస్ట్ రాజకీయ కుట్రలో భాగమని మండిపడుతున్నారు.

# కాంగ్రెస్‌కు షాక్!

- హరీశ్‌రావు అరెస్టుపై హైకోర్టు స్టే విధింపు
- ఫోన్‌ట్యాపింగ్ కేసు నమోదుపై కోర్టు స్పందన
- హైకోర్టు నిర్ణయం కాంగ్రెస్‌కు చెంపపెట్టు అన్న బీఆర్ఎస్

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పాలనపై హైకోర్టు చిన్న జర్క్ ఇచ్చినట్లైంది. మాజీ మంత్రి హరీశ్‌రావు అరెస్టుపై హైకోర్టు స్టే విధించింది. ఒక రకంగా ఇది ప్రభుత్వానికి షాక్ అనుకోవచ్చు. తన అరెస్టును ఖండిస్తూ హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు హరీశ్‌రావు. దీనిపై విచారించిన హైకోర్టు పంజాగుట్టలో నమోదైన కేసులో హరీశ్‌రావును అరెస్టు చెయ్యవద్దని హైకోర్టు స్టే ఇచ్చింది. కావాలంటే నోటీసులు ఇచ్చి విచారించుకోవచ్చని జస్టిస్ లక్ష్మణ్ తీర్పు ఇచ్చారు. హైకోర్టు నిర్ణయం అధికార కాంగ్రెస్ పార్టీకి చెంపపెట్టు అని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు.

**అసలేం జరిగింది?**
హరీశ్‌రావు, రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ రాధాకిషన్‌రావుపై ఆదివారం సిద్ధిపేటకు చెందిన ఓ రియల్టర్, కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో కంప్లైంట్ ఇచ్చారు. హరీశ్‌రావు తమను బెదిరించారనీ, బ్లాక్‌మెయిల్ చేశారని ఆరోపించారు. దాంతో అక్కడ కేసు నమోదైంది. తాజాగా హరీశ్‌రావునూ, ఆ తర్వాత బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. ఇవాళ హరీశ్ రావు కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లినప్పుడు పోలీసులు ముందుగా ఆయనను అదుపులోకి తీసుకున్నారు. దాంతో పోలీసులతో హరీశ్‌రావు వాగ్వివాదానికి దిగారు. కాసేపు అక్కడ ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ఆయన్ని గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌కి తరలించారు. కాసేపటికే కౌశిక్‌రెడ్డిని కూడా అరెస్టు చేశారు. ఆయన్ని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కి తరలించారు. పోలీసుల విధులను అడ్డుకున్నారనీ, సీఐని అడ్డగించి బెదిరించారని, కౌశిక్ రెడ్డిపై నిన్న బంజారాహిల్స్ పీఎస్‌లో కేసు నమోదైంది. ఆ తర్వాత పోలీసులు మరికొందరు బీఆర్ఎస్ నేతలను కూడా అరెస్టు చేశారు. మరోవైపు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ నివాసానికి చేరుకున్న మేడ్చల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు హరీశ్ రావు,కౌశిక్‌రెడ్డికి మద్దతుగా గోడదూకి ఇంట్లోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. ఆయన్ని పోలీసులు అడ్డుకున్నారు. అలాగే కౌశిక్‌రెడ్డి ఇంటికి వెళ్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని,



బీఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డిని కూడా అరెస్టు చేసి రాయదుర్గం పోలీస్ స్టేషన్‌కి తరలించారు. పోలీసుల అరెస్టును నిరసిస్తూ బీఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళనలు చేశారు. హరీష్ రావును అక్రమంగా అరె-స్టు చేసి, గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కి తరలించారని బీఆర్ఎస్ కార్యకర్తలు నినాదాలు చేశారు. కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదవ్వడంతో, ఆయనతో మాట్లాడేందుకు హరీశ్‌రావు, ఆయన ఇంటికి వెళ్లారు. ఈ క్రమంలో పోలీసులు విడివిడిగా ఇద్దరినీ అరెస్టు చేశారు. ఇప్పుడు హరీశ్‌రావు అరెస్టుపై హైకోర్టు స్టే ఇవ్వడంతో ఆయన పైచేయి సాధించినట్లైంది.

# ఆర్టీసీ అన్నలకు రుణపడి ఉంటాం!

- ఆర్టీసీ కార్మికుల కృషితోనే ఆర్టీసీ లాభాల బాట
- రవాణాశాఖ ప్రజాపాలన వేడుకల్లో సీఎం రేవంత్


**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తమ ప్రభుత్వం రవాణా రంగంలో ఎన్నో అద్భుతాలను సృష్టించిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఎండీఏ గ్రౌండ్స్ లో గురువారం ప్రజా పాలన విజయోత్సవ సంబరాలలో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలలో సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు పాల్గొన్నారు. బహిరంగ సభ వేదిక వద్ద రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ ను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. అలాగే ఎలక్ట్రానిక్ వెహికల్ ను పరిశీలించిన సీఎం, డ్రైవింగ్,సీట్లో కూర్చొని వాహనం యొక్క పనితీరును అడిగి తెలుసుకున్నారు. అలాగే వెహికల్ స్క్రాపింగ్ పాలసీపై సంబంధిత అధికారులతో సీఎం చర్చించారు. అనంతరం జరిగిన




బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ఒక్కొక్క హామీని నెరవేర్చుకుంటూ ప్రజా సంక్షేమ పాలన సాగిస్తుందన్నారు. ప్రధానంగా మహిళలకు ఫ్రీ బస్సు పథకాన్ని ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రవేశపె ట్టామని, లక్షల మంది మహిళలకు ఈ పథకంతో లబ్ధి చేకూరిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ కార్మికులు కీలకపాత్ర పోషించారు జంగ్ సైరన్ మోగించి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారని, సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు. వారి హక్కుల కోసం పోరాడిన ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్య చేసుకుంటే కనీసం వారిని పరామర్శించేందుకు ఒక్క బీఆర్ఎస్ నేత కూడా వెళ్లలేదని, మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల హామీలను ప్రజల్లోకి బస్సుల ద్వారా తీసుకెళ్లిన ఆర్టీసీ అన్నలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో మహాలక్ష్మి పథకాన్ని,115 కోట్ల మంది మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని బస్సు ప్రయాణంతో రూ. 3902 కోట్లు మహిళలు ఆదా చేసుకున్నట్లు తెలిపారు. ఏడాది పాలనలో రవాణా శాఖ ఎన్నో విజయాలను సాధించిందని, గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలను ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించిందన్నారు. ఎందరో ఆర్టీసీ కార్మికుల కృషితో ఆర్టీసీ ప్రస్తుతం లాభాల బాటలో నడుస్తుందంటూ కార్మికులను అభినందించారు.

# రేవంత్ సర్కార్.. బార్డర్ పాస్!

మొదటిపేజీ తరువాయి..
16 మంది సమాధానంగా చెప్పగా కావడం లేదని 23 శాతం మంది చెప్పారు. కొన్ని మా-త్రమే పరిష్కరిస్తున్నారని 34 శాతం మంది, తెలియదని 27 శాతం మంది చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలవుతాయని అనుకుంటున్నారా? అని ప్రశ్నించగా 14 శాతం మంది అవుతాయని చెప్పగా, 20% మంది కావని చెప్పారు. కొన్ని మాత్రమే అమలు అవుతాయని 62 శాతం మంది అన్నారు. తెలియదని నాలుగు శాతం మంది బదులిచ్చారు. 200 యూనిట్లలోపు వారందరికీ జీరో కరెంటు బిల్లు అమలు అవుతోందా? అన్న ప్రశ్నకు అవుతున్నదని చెప్పిన వాళ్ళు 34 శాతం ఉంటే కావటం లేదని ఏడు శాతం మంది ఎవరి పాలన బాగుంది? అన్న ప్రశ్నకు రేవంత్ రెడ్డి పాలన బావుందని 30 శాతం మంది చెప్పగా కేసీఆర్ పాలన బాగుందని 44 శాతం మంది అభిప్రా-యపడ్డారు. ఇద్దరి పాలన బాలేదని 19% మంది పేర్కొన్నారు. రెండు శాతం మంది కొత్త సీఎం రావాలని కోరుకున్నారు. రేవంత్ ప్రభుత్వం 5 ఏళ్లు ఉంటుందని 67% మంది విశ్వాసం వ్యక్తం చేయగా 12 శాతం మంది ఉండదని బదులిచ్చారు. రేవంత్ ను మారుస్తారని 9% మంది చెప్పారు. ఎవరు వచ్చినా ఇంతేనని 12 శాతం మంది అభిప్రాయపడ్డారు. సీఎంగా రేవంత్ రెడ్డికి ఎన్ని మార్కులు వేస్తారన్న ప్రశ్నకు 25 మార్కులు వేస్తామని 59 శాతం మంది చెప్పగా, 50 మార్కులేస్తామన్న వాళ్లు 30%, 75 మార్కులు వేస్తామన్నవాళ్ళు 6% చెప్పారు. మె-త్తంగా కాంగ్రెస్ ఏడాది పాలన బాగుందని 31 శాతం ఉంది, ఫర్వాలేదని 22 శాతం మంది




అభిప్రాయపడ్డారు. బాగోలేదని 30% మంది, చెత్తగా ఉందని 12 శాతం మంది చెప్పారు. ఇక కులగణన, కుటుంబ సర్వే అవసరమా? అన్న ప్రశ్నకు అవసరమేనని 50% చెప్పారు. అవసరం లేదన్న వాళ్ళు 23% ఉండగా, లెక్కలు బయటకు రావని18 శాతం మంది పేర్కొన్నారు. హైడ్రా మీ ప్రాంతానికి రావాలా? అన్న ప్రశ్నకు వద్దు అని 43 శాతం మంది చెప్పగా, రావాలని 12 శాతం మంది కోరుకున్నారు. అక్రమ కట్టడం ఏదైనా కూల్చాల్సిందేనని 29 శాతం మంది చెప్పగా.. కేవలం బెదిరించడానికేనని 16% మంది పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన అవసరమేనని 50 శాతం మంది చెప్పగా, అవసరం లేదని 15% మంది,పూర్తి చేయడంకష్టమని 19 శాతం మంది, వ్యాపారం కోసమేనని 16% మంది చెప్పారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కేసీఆర్, కేటీఆర్‌లను అరెస్టు చేస్తుందా? అన్న ప్రశ్నకు చేయదు అని 54 శాతం మంది చెప్పగా, ఏడు శాతం మంది మాత్రం అరెస్టు చేస్తారని చెప్పారు. వాళ్ళిద్దరికీ రాజీ కుదిరిందని 14 శాతం మంది పేర్కొన్నారు. ఏమైనా జరగొచ్చని 20 శాతం మంది చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ ఓటు ఎవరికి?అన్న ప్రశ్నకు కాంగ్రెస్‌కే అని 30% మందిచెప్పగా, బీఆర్ఎస్‌కు ఓటేస్తామని 39 శాతం మంది, ఎన్డీఏకూటమికి వేస్తామని 19 శాతం మంది,ఇతరులకు వేస్తామని 7% శాతం మంది చెప్పారు. ఇదిలా ఉంటే బీఆర్ఎస్‌కు సంబంధించి పార్టీ అధినేత కేసీఆర్ ఫామ్ హౌస్ దాటి రాకపోవడం మంచిది కాదని కొందరు సర్వే సందర్భంగా అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కష్టం వస్తే చెప్పుకోవటానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఓ వేదికైనా ఏర్పాటు చేసింది గానీ గతంలో అది కూడా లేదని కొందరు అన్నారు. సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీ బాగా వెనుకబడుతున్నదని పలువురు వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి మాటకారే కానీ పనిమంతుడు కాదని కొందరు వ్యాఖ్యానించినట్లు సర్వే సంస్థ తన నివేదికలో పేర్కొన్నది. రేవంత్ ఉపన్యాసాలకు అభిమానులు ఉన్నారు కానీ ఆయన పాలనకు లేరని కొందరు అభిప్రాయపడ్డారు. తెలంగాణ గురించి తెలిసిన నాయకుడు కేసీఆర్ ఒక్కరేనని కొందరు కుండబద్దలు కొట్టారు. రానున్న జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుండు సున్నా తప్పదని కొందరు వ్యాఖ్యానించారు. రియల్ ఎస్టేట్ డబ్బుల కోసమే మూసీ ప్రక్షాళన చేపట్టారని మరికొందరు చెప్పారు. చేసిన మేలును కూడా చెప్పుకోలేని స్థితిలో కాంగ్రెస్ ఉందని కొందరు అభిప్రాయపడ్డారు. రేవంత్‌రెడ్డికి క్యాబినెట్ సహచరుల నుంచి పూర్తి మద్దతు లేదని కొందరు పేర్కొన్నారు. రుణమాఫీని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రచారం చేసుకోలేక పోతున్నారని కొందరు అన్నారు. అయితే కేసీఆర్ నిర్బంధ పాలన నుంచి విముక్తి కలిగిందని కొందరు వ్యాఖ్యానించినట్టు సర్వే సంస్థ తెలిపింది.

# మళ్లీ కండువల మార్పిడి!

మొదటిపేజీ తరువాయి..
ఎంపీగా పోటీ చేసేందుకు అధిష్టానంఅవకాశం ఇవ్వలేదు. దీంతో ఆయన మాజీ ప్రజాప్రతినిధి గా మారిపోయారు. ఇక ఆత్రం సక్కుకు గత అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీ టికెట్ నిరాకరిం చగా లోక్ సభ ఎన్నికల్లో ఆదిలాబాద్ నుంచి బరిలోకి దింపింది. కానీ ఆయన మూడో స్థానానికే పరిమితం అయ్యారు. ఈ ఇరువురు నేతలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తమ సొంత పార్టీల్లోనే అసంతృప్తితో రగిలి పోతున్నారనే చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో వీరిరువురు గతంలో వదిలి వెళ్లిన కాంగ్రెస్ గూటికే తిరిగి చేరారు.

**- తర్వాత ఎవరన్న చర్చ?**
రాష్ట్రంలోని కీలకమైన రెండు ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలు కాంగ్రెస్ కు చేరడంతో తర్వాత హస్తం గూటికి చేరబోయేది ఎవరు అనేది చర్చగా మారింది. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని త్వరలోనే చేరికలు ఉంటాయని కాంగ్రెస్ పార్టీలోని నేతలు హింట్ ఇస్తున్నారు. ఈ క్రమంలోనే సోయం బాపురావు, ఆత్రం సక్కు కాంగ్రెస్ లో చేరడం ఆసక్తిని రేపుతున్నది.



## నేడు ఎర్రగొండపాలెంకు కాంగ్రెస్ లీడర్లు

- అంబేద్కర్ వర్ధంతిలో పాల్గొననున్న ముఖ్య నేతలు
- ఎర్రగొండపాలెంలో ప్రజాసమస్యలపై కార్యవర్గ భేటీ

(కంచర్ల నాగేశ్వరరావుగౌడ్),
**బ్యూరో ఇంచార్జ్ - నీలగిరివార్త :**
జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై క్షేత్రస్థాయిలో గళమెత్తాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది.ఈ ఆందోళన కార్యక్రమాలకు ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు శుక్రవారం ఎర్రగొండపాలెంలో ఆర్అండ్‌బి అతిథిగృహంలో సమావేశం కానున్నారు. ఈ భేటీకి మాజీ రాజ్యసభ సభ్యులు, ఏపీ కాంగ్రెస్ మీడియా కమిటీ చైర్మన్ నర్రెడ్డి తులసిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, పీసీసీ అధికార ప్రతినిధి షేక్ మస్తాన్‌వలి, పీసీసీ జనరల్ సెక్రటరీ, ప్రకాశం జిల్లా ఇంచార్జ్ గౌతు సత్యేంద్రబాబు, డీసీసీ అధ్యక్షులు షేక్ సైదా, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు షేక్ రీహనాభాను హాజరుకానున్నట్లు ఎర్రగొండపాలెం పార్టీ మండల కన్వీనర్ షేక్ ఖాసీంసా పేర్కొన్నారు. ఈ భేటీలో పార్టీ నిర్మాణం, బలోపేతంపై చర్చించనున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలు, చేపట్టాల్సిన కార్యచరణపై విశ్లేషించనున్నట్లు పేర్కొన్నారు. ముందుగా అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఉదయం 11 గంటలకు ఎర్రగొండపాలెంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించనున్నారు. అనంతరం ఆర్ అండ్‌బి బంగ్లాలో మధ్యాహ్నం 12 గంటలకు పాత్రికేయుల సమావేశం నిర్వహిస్తారు. ఆ తర్వాత కాంగ్రెస్ నాయకుడు మెడబలిమి వెంకటేశ్వ-రరావు కుమార్తె వివాహానికి హాజరవుతారు. అనంతరం ఆర్ అండ్ బి అతిథి గృ హంలో భేటీ కానున్నారని షేక్ ఖాసీంసా తెలిపారు. ఈ కార్యక్రమాలకు పార్టీ శ్రేణులు, మీడియా ప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

## అవినీతి పాలనలో రేవంత్ పీహెచ్‌డీ

మొదటిపేజీ తరువాయి..
చేస్తున్నారు. ఏదో సినిమా లో కోడిని వేలాడ తీసి అన్నం తిన్నట్లుగా ఉంది కాంగ్రెస్ తీరు. అది ఏ పార్టీ చేసిన మంచి చేస్తే బీజేపీ మంచిని కొనియాడుతుంది. దేశ ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యం లో భారత్ అగ్రదేశాల సరసన చేరుతుంది. కొంతమందికి రుణమాఫీ చేశారు, హామీలలో అర్హులైన అందరికీ 2 లక్షల రుణమాఫీ చేస్తానని చేయలేదు. బీజేపీ తరపున కాంగ్రెస్ పార్టీ దగా చేసింది, ప్రజలను మభ్య పెట్టడం పై ఛార్జ్ షీట్ ప్రకటిస్తున్నాం . బీఆర్ఎస్ తప్పులను కాంగ్రెస్, కాంగ్రెస్ తప్పులను బీఆర్ఎస్ కప్పి పుచ్చుకుంటున్నారు. కేసిఆర్ 7 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేసి పోతే, రేవంత్ రెడ్డి వచ్చి 50 వేల కోట్ల రూపాయలు అప్పు చేశారు. తిరిగి ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు అని సంబరాలు జరుపుకుంటున్నారు. జోగి జోగి రాసుకుంటే బూడిద రాలిన చందం గా ఉంది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల తీరు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ ఊరు వెళ్తే అక్కడి దేవుడు, దేవతల మీద ప్రమాణం చేస్తున్నాడు కేసీఆర్ అవినీతి పరిపాలన లో డిగ్రీ చేస్తే, రేవంత్ రెడ్డి పీహెచ్ డీ చేశాడు అని పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు పేదల కల!

మొదటిపేజీ తరువాయి..
మోడల్ హౌస్ ఏర్పాటు చేయనున్నారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేయనున్నారు. దివ్యాంగులు, ఒంటరి మహి ళలు, ట్రాన్స్‌జెండర్లకు తొలి ప్రాధాన్యం, గ్రామసభల్లో ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎంపిక చేయనున్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

## శ్రీ లాస్య, వెంకట్ సుషేన్ వివాహ వేడుకకు హాజరైన డా. తనగుల జితేందర్ రావు



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

కవుటూరు వెంకటరమణ, పద్మజ దంపతుల కూతురు శ్రీ లాస్య కు వెంకట్ సుషేన్ తో వివాహం గురువారం హైదరబాదులోని జలవిహార్ లో ఘనంగా జరిగింది. ఈ వివాహానికి తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ తనుగుల జితేందర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వరుడు తల్లిదండ్రులు జూపూడి లీల, వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.అలానే వారి బందు మిత్రులు కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని వధు వరులను ఆశీర్వదించారు.

## ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మద్గుల్ చిట్టంపలిలోని , డి పి ఆర్ సి భవనంలో జరిగింది

### తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

జిల్లా ఐసిడిసి ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, శిశు సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, మున్సిపల్ వైస్ చైర్మన్ ముక్తార్ శంషాద్ బేగం, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, దివ్యాంగులు.

ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ... దివ్యాంగుల ప్రపంచ దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించిన మీ అందరికీ ధన్యవాదాలు.దివ్యాంగులు మిగిలిన అందరితో సమానం. సమాజంలో వారు కూడా భాగం.దివ్యాంగులు గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురయ్యారు.మానవత్వంతో ఇప్పుడు సహాయం చేద్దామంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగా లేవు.గత ప్రభుత్వం చేసిన అప్పులకు ఇప్పుడు ఏ మంచి పని చేద్దామన్నా రాష్ట్ర ప్రభుత్వానికి వీలు కాని పరిస్థితి. అయినప్పటికీ రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు వస్తున్నాయి. ఇచ్చిన ఆరు గ్యారంటీలలో నాలుగు అమలు చేస్తున్నారు.ఆర్థిక పరిస్థితి మెరుగైతే మిగిలిన హామీలను అమలు చేస్తారు. కొంత కాలం ఒపిక పడితే అందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందుతాయి.దివ్యాంగుల పట్ల మానవత్వం ఉండాలి, వారిని మనతో సమానంగా చూడాలి, అంతేకానీ చిన్న చూపు ఉండకూడదు.ఏ సమస్యల నైనా విస్మరించవచ్చు కాని దివ్యాంగుల సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించరాదు. దివ్యాంగుల సమస్యలను పట్టించుకోని వారే నిజమైన అంగవైకల్యం ఉన్నవారు.గతంలో దివ్యాంగులకు పెన్షన్ లేని కారణంగా ఇబ్బందులు పడేవారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వాలు పెన్షన్ ఇస్తుండడంతో ప్రస్తుతం ఇబ్బందులు తగ్గాయి.దివ్యాంగులు ఒకరిపై ఆధారపడకుండా స్వంతంగా బతకడానికి అవసరమైన ప్రయత్నాలు చేయాలి. ప్రభుత్వ ఉద్యోగాలలో స్పెషల్ కోటాను సద్వినియోగం చేసుకోవాలి.ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంతో స్వంతంగా వ్యాపారులు చేసుకుని స్వతంత్రంగా, ఆత్మగౌరవంతో బతకాలి.వికలాంగులు తమ లోపాన్ని అదిగమించి అనేక రంగాలలో రాణిస్తున్నారు.అంగవైకల్యాన్ని అధిగమించి స్టిఫేన్ హాకింగ్ ప్రపంచ ప్రసిద్ధ భౌగోళిక శాస్త్రవేత్తగా గుర్తింపు పొందారు.

ప్రభుత్వ పరంగా మీకు సహాయం చేయడానికి నేను ఎల్లప్పుడూ సిద్ధం.

మా గ్యాక్ ట్రస్ట్ ద్వారా దివ్యాంగులకు ట్రై సైకిల్ లు, ఇతర పరికరాలు కావలసిన వారికి చేయూత అందిస్తాను

- ఈ సందర్భంగా దివ్యాంగుల క్రీడలలో విజేతలకు స్పీకర్ గారు బహుమతులు అందజేశారు.
- అంగన్వాడీ పిల్లలకు యూనిఫాం దుస్తులను పంపిణీ చేశారు.

## మానవ హక్కులను కాపాడుకుందాం మహిళలు పై జరిగే హింసలను అరికట్టాలి

### ఐద్వారాష్ట్రకమిటీసభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి

మునగాల ప్రతినిధి నీలగిరి వార్తడిసెంబర్ 05



మునగాల:మానవ హక్కులను కాపాడుకుందాం విధానాల పైన జరిగే హింసలను అరికట్టాలని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి అన్నారు.

గురువారం ఈ సందర్భంగా మహిళలు ప్రతి సంవత్సరం నవంబర్ 25 నిర్మూలన దినోత్సవం నుండి డిసెంబర్ 10న మానవ హక్కుల దినోత్సవం వరకు జరుపుకునే సదస్సులు నిర్వహిస్తున్న,ఐద్వారాష్ట్రకమిటీ ఆధ్వర్యంలో ఐద్వా మండల కమిటీ ఆధ్వర్యంలో కస్తూరిబా బాలికల విద్యాలయంలో మరియు స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సదస్సులో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జులకంటి విజయలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ. రోజు రోజుకు మహిళలపై జరుగుతున్న దాడులను హింసను అరికట్టాలి. మహిళలపై వివిధ రూపాల్లో జరుగుతున్న దాడులను మద్యం మాదక ద్రవ్యాలు కారణమన్నారు మద్యానికి యువత బానిసలై మద్యం మత్తులో అమ్మాయిలపై మానసిక లైంగిక దాడులకు పాల్పడుతున్నాడని గ్రామాలలో మద్యం ఏరులై పారుతుంది అని మద్యాన్ని నిషేదించాలని అన్నారు సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు చట్ట సభల్లో 33శాతం రిజర్వేషన్ అమలుచేయాలని. బీజేపీ అధికారంలోకి వచ్చాక మహిళలకు పూర్తిగా రక్షణ లేకుండా పోయిందన్నారు ఎన్ని చట్టాలు వచ్చిన ఆచరణలో లేవని అన్నారు.ఈకార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు షేక్ ఖాజాబీ, బచ్చలకూర మంగమ్మ ముత్యాలు, ఝాన్సీ, రాములమ్మ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ అడుగడుగునా అధికార పార్టీని నిలదీస్తుంది

### -రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ ఇన్చార్జ్ రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

భారతీయ జనతా పార్టీ రాష్ట్రశాఖ ఆదేశాల మేరకు అమలు కానీ 6 గ్యారెంటీలు ,66 మోసాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న ఇంతవరకు చాలా హామీలు నెరవేర్చలేక కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై నిరసనగా శేరిలింగంపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకులతో ర్యాలీగా వెళ్లి రెవెన్యూ సూపరిండెంట్ కి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఫల్యాలను అమలు కాని హామీలను వివరిస్తూ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గద్దనెక్కడానికి అనేక అమలు కాని హామీలను ఇచ్చి ఈరోజు తెలంగాణ ప్రజల ఉసురు కాంగ్రెస్ పార్టీ పోసుకుంటుందని వాపోయారు.6 గ్యారంటీలు అన్నారు 420 హామీలు ఇచ్చారు కానీ ఈరోజు వరకు ఏ ఒక్క హామీ కూడా సంపూర్ణంగా అమలుకు నోచు లేక రాష్ట్ర ప్రజలు అయోమయ స్థితిలో ఉన్నారని గృహలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ



ఇల్లు, చదువుకునే బాలికలకు స్కూటీలు, కొత్త పెన్షన్స్, కొత్త రేషన్ కార్డ్స్, నిరుద్యోగులకు 4 వేల పెన్షన్, దివ్యాంగుల పెన్షన్స్,బీడీ కార్మికుల పెన్షన్స్, ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు, ఇలా అనేక హామీలిచ్చి ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం సంవత్సరం పూర్తయిన సందర్భంగా విజయోత్సవ కార్యక్రమాలు జరుపుకోవడం విడ్డూరమన్నారు. రైతులకు రైతు బీమా అన్నారు, పండిన పంటకు బోనస్ అన్నారు చివరకు రైతు పండించిన పంటలను కొనలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబించిన ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను, వారు అవలంబించిన ఆనవాళ్లను ఈ ప్రభుత్వం కూడా మూట కట్టు కొని పరిపాలన చేస్తున్న సందర్భంలో ఏదో ఒక రోజు ప్రజలు సరైన తీర్పిస్తారు మొన్న కెసిఆర్ కు పట్టిన గతి రేవంత్ రెడ్డికి కూడా పడుతుందని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్రావు,మణి భూషణ్,బుచ్చిరెడ్డి,నాగులు గౌడ్ ,మహిపాల్ రెడ్డి,ఎల్లేష్,రామ్ రెడ్డి,మాణిక్,శ్రీధర్ గౌడ్, భూపాల్ రెడ్డి,నరసింగరావు ,ఆంజనేయులు సాగర్ ,నరసింహ చారి,గోపాల్ రావు,సీతారామరాజు,రాజేష్ గౌడ్ రమణయ్య, లక్ష్మణ్, మహేష్ ,అజిత్, చంద్రశేఖర్ యాదవ్,శివ సింగ్ ,వీరు యాదవ్, శాంతి భూషణ్, కోటేశ్వరరావు రవి గౌడ్ ,జితేందర్,శ్రీనివాస్ యాదవ్, విజయేందర్, పవన్ యాదవ్ ,అరవింద్,జితేందర్ ,పద్మ ,మేరీ ,వరలక్ష్మి,విజయలక్ష్మి, జ్యోతి,అనూష, క్రాంతి ,కృష్ణ దాస్ , ఆంజనేయులు యాదవ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## టైకాన్ కేరళ కార్యక్రమంలో కేటీఆర్‌తో కలిసి పాల్గొన్న రవీందర్ యాదవ్

### మిషన్ 2030 ట్రాన్స్ ఫార్మింగ్ కేరళకు హాజరు
### టైకాన్ కేరళ సంస్థలో మెంబర్ గా ఉన్న రవీందర్ యాదవ్
### కేటీఆర్‌తో కలిసి పలు కీలక అంశాలపై చర్చ
### హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దిన ఘనత కేటీఆర్ దే : రవీందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త తేదీ 05 డిసెంబర్ 24



టైకాన్ కేరళ కార్యక్రమానికి భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు కలిసి శేరిలింగంపల్లి సీనియర్ నేత రవీందర్ యాదవ్ హాజరయ్యారు. టైకాన్ కేరళలో మెంబర్ గా ఉన్న రవీందర్ యాదవ్ గురువారం ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. కేరళలో జరుగుతున్న ఈ కార్యక్రమానికి భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసే వెళ్లారు. కాగా ఈ కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజర య్యారు. మిషన్ 2030 ట్రాన్స్ ఫార్మింగ్ కేరళ పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో అభివృద్ధి, సంక్షేమంపై పలు కీలక సూచనలు చేశారు. పేదల అభ్యున్నతికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. టైకాన్ కేరళ సంస్థ నిర్వహిస్తున్న మిషన్ 2030 ట్రాన్స్ ఫార్మింగ్ కేరళ కార్యక్రమంలో పాల్గొనడంపై హర్షం వ్యక్తం చేశారు. భారాస పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి పలు జాతీయ, అంతర్జాతీయ సంస్థలు నిర్వహిస్తున్న కార్యక్రమాలకు కేటీఆర్ ను ముఖ్య అతిధిగా ఆహ్వానిస్తున్నారని, అదే భారాస పాలనలో జరిగిన అభివృద్ధికి నిదర్శనం అన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా.. సామాన్య ప్రజల కోసం, అభివృద్ధి, సంక్షేమంపై నిరంతరం సూచనలు చేస్తూ కేటీఆర్ ముందుంటారన్నారు. తెలంగాణ లోనూ భారాస అధికారంలో వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేటీఆర్ మున్సిపల్, ఐటీ శాఖ మంత్రిగా హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దారని కొనియాడారు. ప్రజలు కాంగ్రెస్, భారాస పాలనను పోల్చి చూసుకుంటున్నారన్నారు. రానున్న రోజుల్లో ఏ ఎన్నిక జరిగినా భారాసదే విజయం అని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

## ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాలలో ఆర్టీసీ బస్టాండ్‌లో కార్యక్రమం

### తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్
### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిప్ జైన్
### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, డిపో మేనేజర్ అరుణ, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు. ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ... ప్రజా పాలన- ప్రజా విజయోత్సవాలలో పాల్గొంటున్న %=ుజ% అధికారులు, సిబ్బందికి, ప్రయాణికులకు శుభాకాంక్షలు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలలో ముందుకు పోతుంది.గత ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో నాలుగు అమలవుతున్నాయి.ఈ నాలుగు గ్యారెంటీ లలో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అధికారంలోకి వచ్చిన ఇరవై నాలుగు గంటల లోనే అమలు చేశారు. ఇది ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం.మహిళా ప్రయాణికులు పెరగడంతో బస్సులలో రద్దీ పెరిగింది, డిమాండ్ కూడా బాగా ఉన్నది. వికారాబాద్ డిపోకు యాబై నూతన బస్సులు కావాలని కోరితే ఆరు



బస్సులు పంపారు. ఆర్థిక పరిస్థితి బాగా లేదని తక్కువ బస్సులు ఇచ్చారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఇంత దారుణంగా తయారు కావడానికి గత ప్రభుత్వమే కారణం. ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని సంక్షోభంలో పడేశారు. జీతాలు ఇయ్యలేని పరిస్థితి ఉండేది.ప్రజా ప్రభుత్వం వచ్చాక రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పరిస్థితులను సరిచేయడానికి కష్టపడు తున్నారు. ఏడాది పూర్తయ్యాక ఆర్థిక పరిస్థితులు ఇప్పుడిప్పుడే చక్కబడుతు న్నాయి. భగవంతుని ఆశీర్వాదం, ప్రజల ఆశీర్వాదంతో ఈ ఏడాది నుండి మిగిలిన హామీలను కూడా అమలు చేస్తారు.వికారాబాద్ నియోజకవర్గంతో పాటుగా జిల్లాలో గత పదేళ్ళలో రోడ్లు సరిగ్గా లేక ప్రయాణాలు చేయలేని పరిస్థితి ఉండేది.ముఖ్యమంత్రి రోడ్ల అభివృద్ధికి 260 కోట్ల రూపాయలు మంజూరు చేశారు.. ఈ నిధులతో నియోజకవర్గంలో రోడ్లను బాగు చేయిస్తాం. ప్రగతికి రధ చక్రం ఆర్టీసీ.

మధ్యతరగతి, పేదవారు ఎక్కువగా ఆర్టీసీ బస్సులలో ప్రయాణిస్తుంటారు.తక్కువ ఖర్చుతో, సురక్షితంగా, సౌకర్యంగా ప్రయాణించడానికి ఆర్టీసీ బస్సులను మించింది లేదు.నవంబర్ 30 నాటికి మహాలక్ష్మి పథకంలో భాగంగా రాష్ట్రంలో 114 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణించారు. 3, 856 కోట్ల రూపాయల చార్జీల డబ్బులు మహిళలకు ఆదా అయ్యాయి.మహాలక్ష్మి పథకం రాకముందు ఆర్టీసీ బస్సులలో నలభై శాతం మంది మహిళలు ప్రయాణిస్తే పథకం వచ్చిన తరువాత అరవై శాతం మంది ప్రయాణిస్తున్నారు. ఇరవై శాతం పెరిగారు. బస్టాండ్ ను అభివృద్ధి చేయడానికి నా వంతు కృషి చేస్తాను. మీకు ఏమి పనులు కావాలో ఇస్తే సంబంధిత మంత్రి గారితో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తాను.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ జన్మదిన వేడుకలు

### ముఖ్య అతిధిగా పాల్గొన్న పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి
### పాత వ్యవసాయ మార్కెట్ నందు అన్నదానం, ఏరియా ఆసుపత్రి నందు రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ, వైట్ హౌస్ నందు కేక్ కట్ చేసిన పార్టీ నాయకులు

నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్యాపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం మధ్యాహ్నం పాత వ్యవసాయ మార్కెట్ నందు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్న దానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి పాల్గొని అన్నదానం ప్రారంభించారు. సూర్యాపేట ఏరియా ఆసుపత్రి నందు పార్టీ నాయకులు రావుల రాంబాబు ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. జిల్లా కేంద్రం నందు వైట్ హౌస్ లో పోతు భాస్కర్ జన్మదిన వేడుకలను



కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కౌన్సిలర్ బైరు శైలేందర్ ఆధ్వర్యంలో జరిగిన కేక్ కటింగ్ కార్యక్రమం లో పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని కేక్ కటింగ్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పోతు భాస్కర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్ లు బైరు శైలేందర్, జహీర్, నెల్లుట్ల లింగస్వామి, ఎలిమినేటి అభినయ్, పార్టీ నాయకులు చెంచల శ్రీనివాస్, నిఖిల్, రుద్రంగి రవి, కుమ్మరికుంట్ల వేణుగోపాల్, నాగుల వాసు, రావుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## సీపీఎం జిల్లా కమిటీ సభ్యులుగా మంగా రెడ్డి

నీలగిరివార్త /డిసెంబర్ 5
నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్



సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుగా రాగిరెడ్డి మంగారెడ్డి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిర్యాలగూడ మండలంలోని రాయిని పాలెం గ్రామానికి చెందిన రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం మిర్యాలగూడ పట్టణంలో ఉంటూ సిపిఎం పట్టణ కమిటీ సభ్యులుగా కొనసాగుతున్నారు. మిర్యాలగూడలో ఇటీవల జరిగిన జిల్లా మహాసభలలో మంగారెడ్డిని ఏకగ్రీవంగా కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నిర్మాణం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఆయన నియామకం పట్ల సిపిఎం నాయకులు హర్ష%శీ% వ్యక్తం చేశారు.

## టిపిసిసి మీడియా కమ్యూనికేషన్ నల్గొండ జిల్లా కన్వీనర్‌గా నర్రబాలు

దేవరకొండ నీలగిరి వార్త



టిపిసిసి మీడియా కమ్యూనికేషన్ నల్లగొండ జిల్లా కన్వీనర్ గా దేవరకొండ మండలం కమలాపూర్ గ్రామానికి చెందిన నర్రబాలు నియామకం. తన నియామకానికి సహకరించిన తెలంగాణ సిఎం అనుముల రేవంత్ రెడ్డి కి ,టిపిసిసి ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి, పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి కి, దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ కి,నన్ను మొదటి నుంచి ప్రోత్సాహించిన సామ రామ్మోహన్ రెడ్డి కి ,సోదరి సమానులైన, గీత అయినలకి , అభిషేక్ అయ్యాంకి కి,నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ విధేయతకు, విశ్వసనీయతకు కట్టుబడి ఉండి,పార్టీ ని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తాను తెలిపారు.

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన జరుపుల లక్ష్మి-తిరుపతి

దేవరకొండ నీలగిరి వార్త



యువజన కాంగ్రెస్ ఎలక్షన్స్‌లో భాగంగా బుధవారం వెలువడిన ఫలితాలలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపిక కావడం జరిగింది. గత 5 సంవత్సరాల నుండి ప్రతాప్ నగర్ గ్రామా సర్పంచ్ గా, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి గా పని చేసి, కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా పనిచేయడం జరిగింది.నా గెలుపుకి సహకరించిన దేవరకొండ గౌరవ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నట్లు ఆమె తెలిపారు. అదేవిధంగా నా గెలుపు కోసం అహర్నిశలు కష్ట పడి పనిచేసిన ప్రతి యువజన కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను.

## డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్సై ప్రవీణ్ కుమార్



మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:డిసెంబర్ 5

మునగాల: ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ మండల కేంద్రం ఆకుపాముల లోని బాలుర గురుకులపాఠశాల మరియు కళాశాలలో సైబర్ నేరా లపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసుకళాభృందంతో విద్యా ర్థులకుఅవగాహన కార్యక్రమంఏర్పాటుచేయడం జరిగినది. ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై,గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు.సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్లు పెట్టుకోవాలని అన్నారు, అనంతరం పోలీసుకళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. ఈకార్యక్రమంనందు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శోభారాణి, అసిస్టెంట్ ప్రిన్సిపల్, గోపాలకృష్ణ, వార్డెన్ నరేష్, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ,చారి,నాగర్జున మరియు విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ 68 వ వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ మాట్ల వెంకటస్వామి



భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా దగ్గర శుక్రవారం రోజునఉదయం 11గంటలకు జరిగే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ మాట్ల వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముల్కనూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అంబేద్కర్ సంఘం నాయకులు, ప్రజాసంఘాల నాయకులు,రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళసంఘాల నాయకులు,కళాకారులు హాజరై అంబేద్కర్ కు ఘన నివాళులర్పించాలని కోరారు.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవం



దేవరకొండ నీలగిరి వార్త

రాష్ట్ర ప్రభుత్వ ప్రజా విజయోత్సవాలలో భాగంగా దేవరకొండ ప్రాజెక్టు పరిధిలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక గిరిజన బాలికల గురుకుల పాఠశాల కస్తూర్బా పాఠశాలలో ఐసిడిసి సిడిపిఓ ,ఏ సిడిపిఓ, సూపర్వైజర్స్ ,టీచర్స్ కలిసి విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత ,బ్యాడ్ టచ్ ,గుడ్ టచ్ ,బాల్యవివాహాలు, బాలికల చదువు ప్రాముఖ్యత,తదితర విషయాలపై అవగాహన కల్పించి బాలికల లైంగిక వేధింపుల నిరోధక చట్టం చట్టంపై కులం కుశంగా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఏడాది ప్రజా పాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహిస్తుందని అందులో భాగంగా బాలికలకు మహిళలకు ప్రత్యేకమైన పథకాలను ప్రవేశపెడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ చంద్రకళ, ఏ సి డి పి ఓ అనురాధ , ఖజిత బేగం, డిసి పిఓ గణేష్, సూపర్వైజర్స్ ఎం .విజయలక్ష్మి ,ఎం .రాధా, చిట్టెమ్మ, సత్యకుమారి శోభ ప్రసన్న, మేరీ, పద్మ ,సావిత్రి, అంజలి, టీచర్స్ విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి ఆత్మహత్య



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణం, కేపీఆర్ కాలనీ లో నివాసం ఉండే కొండా పవన్ కుమార్, వయసు 42 సంవత్సరాలు, వృత్తి వెల్డింగ్ పని చేయడం, అనే వ్యక్తి గత రెండు సంవత్సరాల కిందట రెడ్డి పేట, రామారెడ్డి మండలం నుండి కామారెడ్డికి వచ్చి, ఒక ఇల్లు కొని, దానికి బ్యాంకు నుండి ఋణం తీసుకున్నట్లుగా అంతేగాక తెలిసిన వారి వద్ద కూడా అప్పు తీసుకున్నట్లుగా, ఆ బాకీలు చెల్లించలేక మరియు పని లభించకపోయేసరికి, తన మనసులో మదనపడుతూ, తేదీ 5-12-2024 నాటి రోజున పవన్ కుమార్ భార్య అయిన లావణ్య ఉదయం సమయంలో రెడ్డిపేట డ్వాక్రా గ్రూపులో డబ్బులు కట్టడానికి వెళ్లగా, ఇంటి వద్ద ఒక్కడే ఉన్న పవన్ కుమార్ ఇంటిలోని బెడ్ రూం లో ఉన్న సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరివేసుకొని చనిపోయి ఉండగా, మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఇంటికి వచ్చిన లావణ్య, ఇట్టి విషయాన్ని గమనించి కుటుంబ సభ్యులకు, ఇతరులకు తెలియజేసింది. ఆ తర్వాత ఇంటి కోసం చేసిన అప్పులు తీర్చలేక జీవితంపై విరక్తి చెంది, ఉరివేసుకొని చనిపోయినట్లుగా పోలీస్ స్టేషన్ కామారెడ్డి నందు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేయడం జరిగింది.

# నూతనంగా ఆల్ ఇండియా తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ అధ్యక్షులుగా ఎన్నిక

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



ఆల్ ఇండియా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సాంఘిక సంక్షేమ సంఘం న్యూఢిల్లి రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల సేవ చేస్తారని భావిస్తూ ఆల్ ఇండియా తెలంగాణ స్టేట్ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టి సాంఘిక సంక్షేమ సంఘ తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా నవపేట్ మండలా కేంద్రంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన జి వెంకటేశం వికారాబాద్ జిల్లా అధ్యక్షునిగా నియామక పత్రాలని అందజేస్తూ పత్రికా ముఖంగా ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి బాధ్యత అప్పగించిన నాకు నా కర్తవ్యంతో ప్రజలందరికీ న్యాయం జరిగే విధంగా పోరాడుతానని అదేవిధంగా జ్యోతిరావు పూలే వారి ఆశాల గురించి తెలిసే విధంగా ప్రజలకు వివరించి, అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారి బాటలో వారి ఆశయాల గురించి తెలియజేస్తూ ప్రజలకు నా కర్తవ్యాన్ని నెరవేరుస్తానని రాష్ట్రంలోని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు సేవలు అందించే విధంగా ముందుకు వెళ్తానని.ఆయన తెలిపారు.

# దేవరకొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా కిన్నెర హరికృష్ణ

దేవరకొండ నీలగిరి వార్త



దేవరకొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా కిన్నెర హరికృష్ణ రెండవ సారి ఎన్నికైయ్యారు, తను నమ్ముకున్న రాజకీయ గురువు ఎమ్మెల్యే బాలునాయక్ అడుగుజాడాలో నడుస్తూ, 2007 నుండి కాంగ్రెస్ పార్టీ విద్యార్థి సంఘంమైన ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షునిగా ఎన్నికైనా కిన్నెర హరికృష్ణ ఎమ్మెల్యే బాలునాయక్ ప్రోత్సహంతో నిరంతరం కాంగ్రెస్ పార్టీకోసం పనిచేస్తూ ఏంచేలాంచెలుగా రాజకీయంగా అభివృద్ధి చెందాడు, 4 సంవత్సరాలపాటు ఎన్ ఎస్ యు ఐ లో పనిచేసిన అనంతరం 2012లో యువజన కాంగ్రెస్ చందంపేట మండల అధ్యక్షులుగా పనిచేశారు 2020 జాతీయ యువజన కాంగ్రెస్ నిర్వహించిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో బాలునాయక్ ఆశీస్సులతో దేవరకొండ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా విజయం సాధించారు. దేవరకొండ నియోజకవర్గం లో యువజన కాంగ్రెస్ నీ బలోపేతం చేస్తూ, ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం పైన పోరాటలు సాగించి, బాలునాయక్ గారికి అత్యంత నమ్మకస్తునిలో ఒకనిగా, ప్రధాన అనుచరునిగా ఎదిగిన హరికృష్ణని గత సెప్టెంబర్ నెలలో జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో ఎమ్మెల్యే బాలునాయక్ మరోసారి అవకాశం కల్పించి పోటీలో ఉంచారు, నిన్న సాయంత్రం వెలువడిన ఫలితాలలో రెండోసారి అధ్యక్షుని ఘన విజయం సాధించాడు.

# ఘన విజయం సాధించేలా కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

### నూతనంగా ఎన్నికైన ఎల్కతుర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అంబాల శ్రీకాంత్





ఎల్కతుర్తి మండలం నీలగిరి వార్త ప్రతినిధి

కరీంనగర్ పట్టణంలోని ఎల్కతుర్తి మండలం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సోదరుడి కొడుకు పొన్నం అనూప్ ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది అని తెలిపారు తన గెలుపు అనంతరం విలేకరుల సమావేశంలో అంబాల శ్రీకాంత్ మాట్లాడుతూ ఎల్కతుర్తి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషితో అందరి ఆశీర్వాదంతో ఇంతటి ఘనవిజయం సాధించేలా కృషి చేసిన ప్రతి ఒక్కరికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు అని తెలియజేశారు..

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం హుస్నాబాద్ నియోజకవర్గంలో రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నాయకత్వంలో తెలంగాణలో గత పదేళ్ళలో జరగని అభివృద్ధి ఒక ఏడాది కాలంలో సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తూ ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేసి అలాగే రైతు పండించిన వరి ధాన్యం కొనుగోలు చేసి ఎమ్మెస్పీ ధర ఇచ్చి అలాగే సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ మరియు మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం, మహిళల కోసం వడ్డీలేని రుణాలు అలాగే మహిళా అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకొస్తూ ముందుకు సాగుతూ విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేస్తూ నిరుద్యోగుల కోసం సుమారు 60 వేల ఉద్యోగ అవకాశాలు కలిపించిన గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఒక సంవత్సర కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను అందించారన్నారు.ప్రతిపక్షాలు చేసే అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మొద్దని మంచి చేసే ఆలోచనతో గొప్ప మనసుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు హుస్నాబాదులో పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రజల్లోకి వచ్చారని అన్నారు.

# మోమిన్ పేట్ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తాను

### షాది ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కులు 64 మందికి 66 లక్షల 73000 రూపాయల చెక్కుల పంపిణీ

### 25 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద పది లక్షల 73000 చెక్కుల పంపిణీ చేశారు

### శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్





నీలగిరి వార్త

మోమిన్ పేట మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని స్పీకర్ ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం మోమిన్ పేట మండలంలో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో సభాపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్కతల ప్రాంతంలో 52 లక్షల వ్యయంతో నిర్మించిన 33/కెవి విద్యుత్తు ఉపకేంద్రం , అదనపు పవర్ ట్రాన్స్ ఫార్మర్ ను సభాపతి ప్రారంభించారు. మోమినిపేట్ రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 64 మంది లబ్ధిదారులకు 66 లక్షల 73 వేల రూపాయల చెక్కులను అదేవిధంగా 25 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 10 లక్షల 73 వేల చెక్కులను ఆయన అందజేశారు. అదేవిధంగా చంద్రాయన్ పల్లి అంగన్వాడి, పూర్వ ప్రాథమిక పాఠశాల పిల్లలకు సభాపతి చేతుల మీదుగా ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. మొరంగపల్లిలో 15వ ఆర్థిక సంఘం, డిఎంఎఫ్టి లు సంయుక్తంగా 25 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర ( పల్లే దవాఖాన ) భవనాన్ని సభాపతి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆర్థిక పరిస్థితిని అధిగమిస్తూనే ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడం జరుగుతుందన్నారు. 266 కోట్ల నిధులతో పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, పంట పొలాలకు వెళ్లే రోడ్ల నిర్మాణాలు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. కల్కోడ ప్రాంతంలో పరిశ్రమల స్థాపనకు ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. పరిశ్రమలు ఏర్పాటుతో ప్రాంత అభివృద్ధితోపాటు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం గృహ ఆవాసాలకు అందించే సోలార్ ప్రాజెక్టుకు మోమిన్ పేటను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు.

ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలలో భాగంగా చిన్న సన్న కారు రైతులను ఆదుకునేందుకు అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీని వర్తింప చేస్తామని అదేవిధంగా రెండు విడతల రైతు భరోసా పై డిసెంబర్ 9న రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం జరుగుతుందని, ప్రతి ఇంటికి ప్రభుత్వం ప్రకటించిన మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 రూపాయలను చెల్లించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పిఎసిఎస్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఇ లీలావతి, ఆర్ అండ్ బి ఇఇ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నరాల, గుండె వైద్య చికిత్స ఆసుపత్రి ప్రారంభం

### వికారాబాద్ పట్టణంలో మొట్టమొదటి ఆదిత్య న్యూరో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి

### సూపర్ స్పెషల్ ఆసుపత్రిని ప్రారంభించిన శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

### డాక్టర్ ఏ.ప్రశాంత్ రెడ్డి, డాక్టర్ ఐ భావన రెడ్డి, 24 గంటలు అందుబాటులో ఉంటారు



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గ్రామీణ ప్రాంత వాసులు, రైతులు ఎక్కువ మంది ఉంటారు. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ఆదిత్య న్యూరో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వ్యవస్థాకులు డాక్టర్ ప్రశాంత్ రెడ్డి, డాక్టర్ భావనరెడ్డి ఆధ్వర్యంలో శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మేనేజర్ కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, నరాలకు సంబంధించినవి పక్షవాతం మూతి వంకర వెన్నునొప్పి డిస్క్ సమస్యలు ఫిట్స్ మూర్చ వ్యాధి స్పృహతప్పుట కాళ్లు చేతులు తిమ్మిర్లు కాళ్లు చేతులు మంటలు అరికాళ్ళ మంటలు మెడ నొప్పులు నడుము నొప్పులు తలనొప్పి ఒకవైపు తలనొప్పి తల త్రిప్పుట కళ్ళు తిరగటం తలకు దెబ్బ తగలటం విపరీతమైన తలనొప్పి కండరాల నొప్పులు షుగర్ వల్ల వచ్చు నరాల వ్యాధులు కాళ్లు చేతులు వణుకుట పార్కిన్ సోనిజం మాటను కోల్పోవుట వర్షం కోల్పోవుట మెదడులో గడ్డలు చీము క్షయ వ్యాధి మెదడులో రక్తం గడ్డ కట్టడం ఆలోచన శక్తి తగ్గడం వినికిడి లోపం తీపి సమస్యలు నీరసం అన్ని రకాల నొప్పులు మాట తడబడడం పదాలను సరిగ్గా పలకకపోవడం చేతులు కాళ్లలో మొద్దు బారినట్లుగా అనిపించడం చాతి నొప్పి శ్వాస ఆడకపోవటం ఛాతిలో బిగుతూ ఒత్తిడి అనుభూతి కాళ్లు లేదా చేతుల్లో నొప్పి తిమ్మిరి తెల్లదనం మైకము లేదా మూర్చ చర్మం నీలిరంగు బూడిద రంగులోకి మారడం కళ్ళ చుట్టూ వాపు చేతులు చిల్లు మండల పాదాలలో వాపు గుండె రక్తనాళాలకు సంబంధించిన వ్యాధులు గుండె లయ సమస్యలు ఉండే కవటాల సంకుచితం పుట్టుకతో వచ్చే గుండె లోపాలు గుండె కండరాల వ్యాధి గుండె ఇంజక్షన్ ఇతర అన్ని రకాల గుండె వ్యాధులకు చికిత్స చేయబడును. ఈ కార్యక్రమంలో. మాజీ మున్సిపల్ చైర్మన్. సత్యనారాయణ, మాజీ మున్సిపల్ వైఫ్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అర్థ సుధాకర్ రెడ్డి ,కౌన్సిలర్ లు. జై దు పల్లి మురళి, గోవర్ధన్ రెడ్డి, మాలే లక్ష్మణ్, సర్పరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్ ,డాక్టర్ పురుషోత్తం, హాస్పటల్ యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.



# నేడు ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం



దేవరకొండ నీలగిరి వార్త

రెవిన్యూ శాఖ దేవరకొండ నగర పంచాయితీ దేవరకొండ స్పోర్ట్స్ అసోషియేషన్ దేవరకొండ వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు స్థానిక గవర్నమెంట్ హాస్పటల్ నందు రక్త దాన శిబిర కార్యక్రమం నిర్వహించనున్నట్లు దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హాజరవుతున్నట్లు తెలిపారు.రెవెన్యూ నగర పంచాయితీ సిబ్బందితోపాటు విద్యార్థులు ప్రజలు రక్తదానం చేసి మరొకరి ప్రాణాలను ఎందరికో ప్రాణదాతలు కావాలని ఆయన తెలిపారు.

# యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శిగా సత్యనారాయణ

దేవరకొండ నీలగిరి వార్త



యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శిగా డిండి మండలం నిజాం నగర్ గ్రామానికి చెందిన వింజమూరి సత్యనారాయణ ఎన్నికైనట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవకాశానిచ్చిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, మండల అధ్యక్షుడు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర రాంసింగ్ నాయక్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులకు, పలువురు ముఖ్య నేతలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, గ్రామస్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని యూత్ కాంగ్రెస్ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

# నవాబు పేట్ మండలం నుండి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన తలారి శేఖర్



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణ యూత్ కాంగ్రెస్ నూతనంగా ఎన్నికైన చేవెళ్ళ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు - మోత్కుపల్లి మహిపాల్ యాదవ్

జిల్లా జనరల్ సెక్రటరీ - కౌకుంట్ల రాజేందర్ గౌడ్

మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన చేవెళ్ళ - కార్తీక్ రెడ్డి నవాబ్ పేట - శేఖర్,శంకర్ పల్లీ - ప్రశాంత్ రెడ్డి ,మొయినాబాద్ - విఘ్నేష్ రెడ్డి ,షాబాద్ - సురేందర్, మరియు చేవెళ్ళ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ సెక్రటరీగా ఎన్నికైన శబరి నాథ్ రెడ్డి , రంగా రెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీగా దయానంద్ గౌడ్‌కి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ ...ఈ కార్యక్రమంలో మొయినాబాద్ సీనియర్ నాయకులు జంగా రెడ్డి రాష్ట్ర కార్యదర్శి గణపురం ప్రసాద్ బర్ల యాదయ్య వెంకట్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సాయుధరైతంగాపోరాట యోధుడికి ఘనంగా నివాళులు

### సిపిఎంపార్టీమండలకమిటీ

### పక్షాన మల్లు వెంకటనరసింహారెడ్డి 20వ వర్ధంతి



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: డిసెంబర్ 5

మునగాల:వీరతెలంగాణసాయుధ రైతాంగపోరాటయోధుడు కామ్రేడ్ మల్లు వెంకట నరసింహారెడ్డి 20 వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ మునగాల మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. గురువారం ఈసందర్భంగా సిపిఎం పార్టీజిల్లాకమిటీసభ్యులు జూలకంటి విజయలక్ష్మి, బచ్చులకూర స్వరాజ్యం,షేక్ సైదా పాల్గొనిమాట్లాడుతూ, తెలంగాణ ప్రాంతంలో నైజాం పాలనలో కనీస హక్కులు లేవని ప్రాణాలకు రక్షణ లేదని తెలంగాణలో కొనసాగుతున్న ఫ్యూడల్ రాచరిక పాలన, సాంఘిక ఆర్థిక దోపిడీ కొనసాగుతున్న రోజులలో కామ్రేడ్ మల్లు వెంకట నరసింహారెడ్డి నైజాం పాలనకు వ్యతిరేకంగా అన్యాయాన్ని ఎదిరించే తత్వం అరాచకాలను ఎదుర్కొన లక్ష్యంతో బాల్యం నుండె విద్యార్థి దశ నుండి పోరాటం ఎంచుకున్న మహా నాయకుడు మల్లు వెంకట నరసింహారెడ్డి అని కొనియాడారు ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ మండలకమిటీసభ్యులు మండవ వెంకటాద్రి, నాయకులు షేక్ ఖాజాబీ,బచ్చులకూర మంగమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త



**నీలగిరి వార్త హైదరాబాద్ :-**
తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాజీ శ్రీనివాసు గుప్తా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచి సంవత్సరం పూర్తయిన సందర్భంగా వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. 2023 డిసెంబర్ మూడో తారీఖున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ ఎమ్మెల్యేగా గెలవడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్ ఉన్న నాయకుడని రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి పథంలో ముందుకెళుతుందని తెలియజేయడం జరిగింది.

# ఫీల్డ్ అసిస్టెంట్ ల అర్బన్ మండల నూతన కమిటీ నియామకం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ లో మాహత్మ గాంధీ జాతీయ ఉపాధి పథకం లో భాగంగా వేములవాడ అర్బన్ మరియు రూరల్ మండలం కలిసి నూతన ఫీల్డ్ అసిస్టెంట్ల కమిటీని ఎన్నుకున్నది కమిటీ అధ్యక్షుడిగా పారెల్లి రమణ ఉపాధ్యక్షులుగా మంద నారాయణ ప్రధాన కార్యదర్శిగా బైరగోని శ్రీనివాస్ కోశాధికారిగా బుస రఘునందన్ ప్రచార కార్యదర్శి గా కొమ్ము రమేష్ సహాయ కార్యదర్శి చంద్రగిరి నవీన్ కార్యవర్గ సభ్యులుగా సుంక మల్లేష్ నమిలిగొండ యేసు రత్నం కల్లెపల్లి శేఖర్ బుక్య కిషన్ నాయక్ దామెర సంతోష విడుగు మహేశ్వరి నీ ఎన్నుకోవడం జరిగిందని ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ మండల మరియు అర్బన్ నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# మాదాపురం రైతు వేదికలో ప్రపంచ మృత్తిక దినోత్సవం

## నేల సంరక్షణపై రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ విస్తరణ అధికారి- రఘు



**ముదిగొండ నీలగిరి వార్త డిసెంబర్ 5**
ముదిగొండ మండల పరిధిలోని మాదాపురం రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు ప్రపంచ మృత్తిక దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా (నేల) సంరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ విస్తరణ అధికారి రఘు పేర్కొన్నారు. భూమిలో సారవంతం పెంచుకోవడానికి మరియు నేల కోతకి గురికాకుండా ఉండడానికి పచ్చి రొట్టెలు ఎరువులు అయినటువంటి జీలుగా,జనుము, పిల్లి పెసర వేసుకోవాలని, రసాయన ఎరువుల వాడకం తగ్గించుకోవాలని సేంద్రియ ఎరువులు వాడాలని, పంట మార్పిడి చేయడం వలన భూసారం పెంచుకోవచ్చని మరియు మట్టి నమూనాలు ఏ విధంగా సేకరించాలో రైతులకు డెమో ద్వారా వ్యవసాయ విస్తరణ అధికారి పీ.రఘు రైతులకు అవగాహన కల్పించారు.

# వికాసం స్కూల్ బాలికలకు కుట్టు మెషిన్లు బహుకరణ



**భద్రాచలం నీలగిరి వార్త :**
ఈ నెల 3న భద్రాచలంలో జరిగిన అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంలో పాల్గొన్న జుడిషియల్ మెజిస్ట్రేట్ వి శివ నాయక్ మాట్లాడుతూ వికాసం స్కూలు బాలికలకు కుట్టుమిషన్లు బహుకరిస్తామని చెప్పిన విధంగా కుట్టుమిషన్లు అందజేశారు. వికలాంగుల దినోత్సవం రోజున నిర్వహించిన ఆటలు పోటీలలో గెలిచిన వారికి మెమెంటోలు అప్రిసియేషన్ సర్టిఫికెట్లను జడ్జి చేతులు మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మధు ప్రసాద్, ప్రిన్సిపల్ అరుణకుమారి, సిబ్బంది లాయర్ విజ్జగిరి రవితేజ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# కామారెడ్డి రైల్వే స్టేషన్ రూ.39.84 కోట్ల వ్యయంతో పునరాభివృద్ధి

## రైలు వినియోగదారులకు మెరుగైన సౌకర్యం సౌలభ్యం కల్పించే దృక్పథంతో శరవేగంగా జరుగుతున్న పునరాభివృద్ధి పనులు.





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :**
భారతీయ రైల్వేలు ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే దృక్పథంతో భారీ స్థాయిలో రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధితో రూపాంతరం చెందుతుంది.హౌ ఈ దిశలో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా "అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్" (ఏ.బి.ఎస్.ఎస్.) కింద 40 రైల్వే స్టేషన్‌లను రూ. 2,737 కోట్ల అంచనా వ్యయంతో ప్రయాణీకులకుహౌ ఆధునిక సౌకర్యాలను అందించడానికి మరియు వాటిని ప్రాంతీయ జనాభాకు వృద్ధి కేంద్రాలుగా మార్చడానికి ఎంపిక చేసి పునరాభివృద్ధి చేస్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆగస్టు 2023 మరియు ఫిబ్రవరి, 2024లో తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేయడంతో ఈ పథకం ఊపందుకుంది. ప్రస్తుతం పెద్ద ఎత్తున చేపట్టిన అమృత్ భారత్ స్టేషన్ల అభివృద్ధిలో భాగమైన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా సాగుతున్న ప్రధాన పునరాభివృద్ధి పనులు కూడా ఉన్నాయి.హౌవీటితోపాటు జంట నగరాల ప్రాంతంలో ఇప్పటికే ఉన్న ఇతర రైలు టెర్మినల్లలో రద్దీని తగ్గించడానికి, చర్లపల్లి స్టేషన్ అన్నిసౌకర్యాలతో అభివృద్ధి చేయబడింది మరియు నగర ప్రజల సౌకర్యార్థం ప్రత్యామ్నాయ టెర్మినల్‌గా రూపొందించబడింది.హౌభారత రైల్వే మంత్రిత్వ శాఖ రైల్వే స్టేషన్‌లను ఆధునీకరించడం, దీర్ఘకాలిక దృష్టితో నిరంతర ప్రాతిపదికన అభివృద్ధిచేయడం లక్ష్యంగా పెట్టుకుని ఏ.బి.ఎస్.ఎస్.విధానాన్నిహౌరూపొందించింది.హౌఈ ఆలోచన ఎప్పటికప్పుడు పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా మరియు రైల్వే స్టేషన్‌లలో పాట్రోనేజ్ పెంపొందించే మాస్టర్ ప్లాన్ ప్రకారం వివిధ కీలక అంశాల అమలుపై ఆధారపడింది.

అమృత్ భారత్ స్టేషన్ పథకం క్రింది పునరాభివృద్ధికైహౌఎంపిక చేసిన 40 రైల్వే స్టేషన్‌లలో కామారెడ్డి స్టేషన్ ఒకటి. తెలంగాణలోని కామారెడ్డి జిల్లాకు కామారెడ్డి పట్టణం ప్రధాన జిల్లా కేంద్రం . 1896 సంవత్సరంలో 629 కి.మీ పొడవుతో హైదరాబాద్ నుండి మన్మాడ్ జంక్షన్ రైలు మార్గం ప్రారంభించబడింది. ఇది దక్షిణ మధ్య రైల్వే ఆధ్వర్యంలో ఉంది. ఇది పూర్వంహౌనిజాం గ్యారెంటీడ్ స్టేట్ రైల్వే (ఎన్.జి.ఎస్.ఆర్.) మరియు గోదావరి వ్యాలీ రైల్వేలచే నిర్మించబడిన హైదరాబాద్- మన్మాడ్ రైల్వే లైన్ అని పిలువబడింది. సికింద్రాబాద్-మన్మాడ్ తెలంగాణ మరియు మహారాష్ట్ర రాష్ట్రాలను అనుసంధానం చేస్తున్నహౌ ఒక ముఖ్యమైన రైలు మార్గం. సికింద్రాబాద్-మన్మాడ్ రైలు మార్గం కామారెడ్డిని కలుపుతూ భారతదేశంలోని ప్రధాన నగరాల్లోని వివిధ ప్రాంతాలకు ప్రధాన వ్యవసాయ ఉత్పత్తులను మరియుహౌప్రయాణీకులకు రవాణా సేవలను అందించేహౌప్రధానమైన వనరు .అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ప్రణాళిక చేయబడిన సౌకర్యాలు :కామారెడ్డి రైల్వే స్టేషన్ హైదరాబాద్ డివిజన్ పరిధిలోహౌనాన్-సబర్బన్ గ్రేడ్-4 (ఎన్.ఎస్.జి.-4)గా వర్గీకరించబడింది. కాచిగూడ - ముదే[illegible]డ్ మార్గంలోనున్న ఈ స్టేషన్ కామారెడ్డి మరియు చుట్టుపక్కల నివసిస్తున్న ప్రయాణికులకు సేవలను అందిస్తుంది. ఈ స్టేషన్‌లో సికింద్రాబాద్, నాగర్‌సోల్, ముంబై, నాందేడ్, తిరుపతి, బెంగళూరు మొదలైన అనేక దిశలలో ముఖ్యమైన సూపర్‌ఫాస్ట్ రైళ్లు కూడా ఆగుతాయిహౌఈ స్టేషన్‌ను అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏ.బి.ఎస్.ఎస్.) కింద సుమారుగా రూ. 39.84 కోట్లతో పునరాభివృద్ధి చేయడానికి గుర్తించబడింది .

ప్రతిపాదిత పనులు సుమారు 360 చ.మీ. విస్తీర్ణంతో స్టేషన్ భవన పునరాభివృద్ధి.హౌ స్టేషన్ ప్రాంగణం అభివృద్ధి (సుమారు 2450 చ.మీ.లు )
స్టేషన్ మొదటి ప్రవేశ ద్వారం సౌకర్యాల అభివృద్ధి.
రెండవ ప్రవేశం ఏర్పాటుహౌమరియు ఇప్పటికే ఉన్న షెడ్‌ను బుకింగ్ కార్యాలయంగా మార్చడం. మొదటి ప్రవేశంలో జి.ఆర్.పి. కార్యాలయాన్ని కూల్చివేయడం పూర్తయింది మరియు ట్రాక్ మెషిన్ విశ్రాంతి గదిని జి.ఆర్.పి. కార్యాలయంగా మార్చడం పురోగతిలో ఉంది. ప్రయాణీకుల సౌకర్యార్థం 3 లిఫ్ట్‌లు %ఙ% 2 ఎస్కలేటర్ల ఏర్పాటుతో పాటు 12 మీటర్ల వెడల్పు గల పాదచారుల వంతెన నిర్మాణం.
ప్లాట్‌ఫారమ్ ఉపరితల మెరుగుదల.ప్లాట్‌ఫారమ్ పైహౌఅదనపు కప్పు ఏర్పాటుదివ్యాంగుల సౌకర్యాలతో సహా టాయిలెట్ల మెరుగుదలలు మరియు నిర్మాణం.స్టేషన్ ప్రాంగణంలో కళలు మరియు సంస్కృతిని వర్ణించడం ప్రయాణీకులకు అనుకూలంగా కోచ్ ల ను తెలిపే మరియు రైళ్ల రాకపోకలను తెలియజేసే సూచిక బోర్డులు. వి.ఐ. పి.లాంజ్ అభివృద్ధి పనులు పూర్తి చేయబడినాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో పూర్తి చేయాలనే లక్ష్యంతో అన్ని పనులు ఏకకాలంలోహౌశరవేగంగా జరుగుతున్నాయి.

# మహాలక్ష్మితో ప్రభుత్వం మహిళలను ఆదుకుంటోంది

## డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార
## ఆర్టీసీ ఉచిత ప్రయాణం మహిళల పట్ల గౌరవం
## ఉమ్మడి ఖమ్మం రీజనల్ మేనేజర్ సరిరామ్



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి డిసెంబర్ 5 :**
మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం... గత సంవత్సర కాలంగా నిరాటంకంగా ఆర్టీసీలో ఉచిత ప్రయాణాన్ని కొనసాగించడం ప్రభుత్వం మహిళలను ఆదుకోవడమేనని ఖమ్మం డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార అన్నారు. ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ ఖమ్మం రీజియన్ పరిధిలో ఖమ్మం కొత్త బస్టాండ్ నందు గురువారం ఏర్పాటుచేసిన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం పట్టణ డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో తెలంగాణ రాష్ట్రంలో మహిళలందరికీ ఆధార్ గుర్తింపుతో పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులలో ఉచిత ప్రయాణం నిరాటంకంగా కొనసాగడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా రీజినల్ మేనేజర్ సరి రామ్ మాట్లాడుతూ ఆర్టీసీలో ఉచిత ప్రయాణం నిరాటంకంగా కొనసాగడం మహిళల పట్ల ప్రభుత్వానికున్న గౌరవం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 114.34 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణాన్ని ఉపయోగించుకొని 3856.40 కోట్ల రూపాయలు ఆదా చేశారన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 4.28 కోట్ల మంది మహిళలు ప్రయాణించి 208 కోట్ల రూపాయలు ఆదా చేశారన్నారు. మహాలక్ష్మి పథకం అమల్లోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగిందని అన్నారు. ఏడాది కాలంలో 1389 కొత్త బస్సులను తీసుకురావడం జరిగిందని అన్నారు. మహాలక్ష్మి పథకం కోసం ప్రత్యేకంగా 822 నూతన బస్సులను ప్రభుత్వం తీసుకొచ్చిందని అన్నారు. అన్ని బస్ స్టేషన్ లో ఉచిత టాయిలెట్ల సదుపాయం, మహిళల కోసం టాయిలెట్ బాక్స్, అదనంగా కుర్చీలు, ఫ్యాన్లు, వాటర్ కూలర్స్ ప్రయాణికుల సౌకర్యం కోసం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రయాణికులు మాట్లాడుతూ... మహిళలకు ఉచిత ప్రయాణం తీసుకురావడం చాలా సంతోషంగా ఉందని దీని ద్వారా కొంత డబ్బును ఆదా చేసుకోగలుగుతున్నామని, ఉచిత ప్రయాణాన్ని తీసుకొచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మహిళలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిపో మేనేజర్ దినేష్ కుమార్, మధిర డిపో మేనేజర్ శంకర్ రావు, పర్సనల్ మేనేజర్ జిఎస్ నారాయణ, అకౌంట్ ఆఫీసర్ బాలస్వామి, మెడికల్ ఆఫీసర్ సాయిసుష్మ, అసిస్టెంట్ మేనేజర్లు, రామయ్య, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, విజిలెన్స్, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వనంవారి కిష్టాపురంలో ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం.

## ముఖ్యఅతిథిగా హాజరైన సొసైటీ చైర్మన్ తుపాకుల ఎలగొండ స్వామి.



**ముదిగొండ నీలగిరి వార్త డిసెంబర్ 5.**
ముదిగొండ మండల పరిధిలోని వనంవారి కిష్టాపురం ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయంలో గురుస్వాములు పసుపులేటి రమణ, తుంపటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సొసైటీ చైర్మన్ తుపాకుల ఎలగొండ స్వామి హాజరయ్యారు. అయ్యప్ప స్వాములు శరణు ఘోషలు సంకీర్తనలతో అయ్యప్ప స్వాములు అందరూ ఇరుముడి కట్టించుకుని శబరి యాత్రకు బయలుదేరా రు. అనంతరం భక్తులు అయ్యప్ప స్వాములు తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు సేవ చేయడం అదృష్టం

## దివ్యాంగులకు సేవ చేయడం మన అదృష్టంగా భావించాలి: తహశీల్దార్ - సునీత ఎలిజబెత్



**ముదిగొండ నీలగిరి వార్త డిసెంబర్ 5**
దివ్యాంగులకు సేవ చేయడం మన అదృష్టంగా భావించాలని ముదిగొండ తహశీల్దార్ సునీత ఎలిజబెత్ అన్నారు ప్రపంచ వికలాంగుల దినోత్సవ కార్యక్రమం పురస్కరించుకొని వికలాంగుల పోరాట సమితి ఆధ్వర్యంలో ముదిగొండ మండల కేంద్రంలోని మహిళా స్వయం శక్తి భవనంలో నిర్వహించిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హాజరైన తహశీల్దార్ సునీత వారితో పాటు ముఖ్య అతిథులుగా ఏపీఎం కల్పన, ఏపీవో రంగనాయకమ్మ, ఐకేపి సిసి అంబాల హరికృష్ణ హాజరయ్యారు. ఈ సమావేశంలో భాగంగా తహశీల్దార్ సునీత మాట్లాడుతూ వైకల్యం వారి శరీరానికి కానీ మనసుకు కాదన్నారు. దివ్యాంగ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారిని అన్ని రంగాల్లో ఉన్నతంగా తీర్చిదిద్దాలని అంగవైకల్యం అనేది అవయవాల లోపం కాదని అన్నీ ఉండి ఏమి చేయలేని వారే నిజమైన అంగవైకలి అని అన్నారు.అనంతరం వికలాంగులు అందరూ కలిసి పలు సమస్యలపై తహశీల్దార్ కి వినతి పత్రం అందజేశారు,అలాగే విచ్చేసిన ముఖ్య అతిథులు అందరినీ వికలాంగులు శాలువాతో సత్కరించి పూల బొకేతో స్వాగతం పలికారు. తదనంతరం కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు.నేటి గుర్తుగా కొంతమందికి బాక్స్ లు గిఫ్ట్ గా అందజేశారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు ఇనుప ఉపేందర్, విహెచ్పిఎస్ గౌరవ అధ్యక్షులు వేమల ఉపేందర్, కార్యదర్శి గుడిబండ్ల సురేష్, ఖమ్మం జిల్లా టౌన్ అధ్యక్షురాలు పిలుపు భూలక్ష్మి, మహిళా అధ్యక్షురాలు సుకన్య, మండల అధ్యక్షులు గుంజలూరి రాంబాబు, ఎమ్.నాగేశ్వరావు, ఎస్ కే సైదా పాషా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలాపురం మండల అధ్యక్షులు మల్లికార్జున, తిరుమలాయపాలెం మహిళా అధ్యక్షురాలు సైదా పాషా, ఖమ్మం రూరల్ అర్బన్ మండలాల నుంచి వందలాది రెండు వికలాంగులు హాజరయ్యారు ముదిగొండ మండలం వికలాంగులలో వేల్పుల,రాము,వెంకయ్య, రాము గుర్రం,నెమలి.సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మోరె భాస్కర్ పాడె మోసిన ఎంపీ వద్దిరాజు

## అంతిమయాత్రలో పాల్గొన్న బిఆర్ఎస్ నేతలు శ్రేణులు



**ఖమ్మం (కొత్తగూడెం), నీలగిరి వార్త ప్రతినిధి, డిసెంబర్ 5:**
తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మోరె భాస్కర్ అంత్యక్రియలు గురువారం నిర్వహించి ఘనంగా నివాళులర్పించారు. ఆయన స్వస్థలం రామవరంలో ఉదయం భాస్కర్ అంతిమ యాత్ర కన్నీటి పర్యంతంగా సాగింది. ఈ అంత్యక్రియల్లో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావులు పాడె మోసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ కొత్తగూడెం ఖమ్మం జిల్లా నాయకులు, తెలంగాణ ఉద్యమ నేతలు, పార్టీ శ్రేణులు ఆయన అభిమానులు పాల్గొని నివాళులు అర్పించారు.

# ఏరియా హాస్పిటల్ కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు విడుదల చేయాలి

## .... సిఐటియు కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి
## .....ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ కి వినతి పత్రం అందించిన సిఐటియు



**భద్రాచలం నీలగిరి వార్త:**
ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ, పేషెంట్ కేర్ ఇతర విభాగాలలో సేవలందిస్తున్న సుమారు 100 మంది ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ కార్మికులు గత మూడు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అధికారులు స్పందించి వేతనాలను విడుదల చేపించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ ముదిగొండ రామకృష్ణకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న కార్మికుల పట్ల వారి విధానాలు ఏమాత్రం మారటం లేదని విమర్శించారు. ప్రతిసారి కార్మికులకు నాలుగైదు నెలల వరకు వేతనాలు విడుదల చేయకుండా కార్మికుల జీవితాలతో చెలగాటలాడుతున్నారని అన్నారు. కార్మికులకు జీతాలు అందక బయట అధిక వడ్డీలకు డబ్బులు అప్పుగా తీసుకుంటూ కాలం గడుపుతున్న పరిస్థితుల్లో ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన, ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చినా పరిస్థితుల్లో మార్పు రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల వేతనాల విషయంలో వెంటనే ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని కార్మికులకు వెంటనే వేతనాలను ఇప్పించాలని డిమాండ్ చేశారు. నాలుగు రాష్ట్రాల సరిహద్దుగా ఉన్న భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో కార్మికులకు వేతనాలు లేకపోతే తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆసుపత్రికి వచ్చే రోగులకు సేవలు సకాలంలో అందించాలన్న ఆసుపత్రి ఏరియా మొత్తం పరిశుభ్రంగా ఉండాలన్న పేషెంట్లకు సేవ చేయాలన్న కార్మికులు పస్తులు ఉంటే అది ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. కార్మికులు కడుపునిండా తింటే గాని పనిచేయలేని పరిస్థితులలో కనీసం కార్మికులు చేసిన పనికైనా వేతనం సకాలంలో ఇవ్వకపోతే కార్మికులు ఎలా పనిచేస్తారని నర్సారెడ్డి అధికారులను ప్రశ్నించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న కార్మికులు అందరి పరిస్థితి ఇదే విధంగా ఉన్న విషయాన్ని అధికారులు గుర్తించి తక్షణమే వారికి రావలసిన వేతనాలు చెల్లించే దానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అజయ్ కుమార్ హాస్పిటల్ వర్కర్స్ రమాదేవి, రమణ ,అంజలి, కుమారి, మమత, బాయమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గానికి సన్మానం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణం మహాలక్ష్మి వీధికి చెందిన ముదిరాజ్ కులస్తులు మరియు కొలకని రాజు ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ పాలకవర్గానికి ఘనంగా శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రో%శీ%డి రాజు వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ మాట్లాడుతూ ఈరోజు రైతులకు సేవ చేసే భాగ్యం కల్పించినటు వంటి పెద్దలు ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కి ప్రత్యేకమైన శుభాకాంక్షలు తెలుపుతూ మాకు సన్మాన కార్యక్రమం చేసినటువంటి మహాలక్ష్మి వీధి చెందినటువంటి ముదిరాజ్ కులస్తులు మరియు కొలకని రాజు కు ధన్యవాదములు తెలియజేస్తున్నామని వారు అన్నారు రైతులకు ఏ కష్టమొచ్చినా అండగా ఉండి ఆ కష్టాన్ని తీర్చే బాధ్యత వాది అని వారన్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సబ్సిడీని వారికి అందే విధంగా చూస్తామని వారు అన్నారు రైతు ప్రభుత్వము రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు పెట్టడం జరిగిందని వారు గుర్తు చేశారు రైతులు రాజు చేయడమే రేవంత్ రెడ్డి సర్కార్ అని వారన్నారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఖమ్మం గణేష్ వస్తాది కృష్ణ దైత కుమార్ సాబీర్ గుర్రం విద్యాసాగర్ కత్తి కనకయ్య పరశురాం మరియు ముదిరాజ్ కులస్తులు తదితరులు ఉన్నారు.

## శివ చరణ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన అర్జున్



నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ : మందమర్రి నూతనంగా ఎన్నికైన యువజన రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు అర్జున్ మహేంత్. మందమర్రి పట్టణానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు అర్జున్ మెహంత్ గురువారం హైదరాబాద్ ఎల్ బి నగర్ లోని జక్కిడి శివ చరణ్ రెడ్డి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిలు స్ఫూర్తితో యువత అడుగులు వేయాలని అన్నారు. శివ చరణ్ రెడ్డి యువతరానికి అండగా ఉంటూ ఆదర్శప్రాయంగా నిలిచారని అన్నారు.

## అండగా నిలిచిన బండి సదానందం దంపతులు



నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :
మందమర్రి నిరుపేద అమ్మాయి వివాహానికి ఆర్థిక సహాయం చేసిన అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు బండి సదానందం. మందమర్రి పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి సదానందం లక్ష్మీ దంపతుల నివాసంలో తండ్రిని కోల్పోయిన అమ్మాయి వివాహానికి తన వంతుగా క్వింటాల్ బియ్యం, పట్టు వస్త్రాలు, ఐదు వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ గతంలో తన వద్ద రాజయ్య పనిచేసి అనారోగ్యంతో మృతి చెందినట్లు తెలిపారు. మరో వారం రోజుల్లో రాజయ్య కుమార్తె వివాహం ఉన్న నేపథ్యంలో తన వంతుగా సహాయం చేసినట్లు తెలిపారు.

## ప్రభుత్వం ఇచ్చిన ఆరు గంటలను వెంటనే అమలు చేయాలి ఎంసిపి ఐయు పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయాలని అలాగే ఏవైతే పాత పెన్షన్ విధానాన్ని కొనసాగిస్తామనడం సరైనది కాదని అన్నారు అలాగే పాత పెన్షన్ తోటి కలిపి గుర్తించిన అర్హులైన కొత్త వారికి కూడా పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పూర్తిగా ఆరు గ్యారెంటీలకు అమలు చేసిన తర్వాతే సంబరాలు చేసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సదానందం, నీల మంజుల, బట్ట లక్ష్మి ప్రసాద్, లలిత, రమేష్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు



నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్:-
కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు గుప్తా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కొడంగల్ ఎమ్మెల్యేగా గెలిచి సంవత్సరం పూర్తయిన సందర్భంగా వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. 2023 డిసెంబర్ మూడో తారీఖున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ ఎమ్మెల్యేగా గెలవడం జరిగింది. ఈ సందర్భంగా కైలసు శ్రీనివాసరావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి విజన్ ఉన్న నాయకుడని రేవంత్ రెడ్డి షబ్బీరు అలీ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి పథంలో ముందుకెళుతుందని తెలియజేయడం జరిగింది.

## ప్రజా పాలన- విజయోత్సవాలు





### మహాలక్ష్మి పథకం సంబరాలు పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని ఆర్టీసీ వారు నిర్వహించిన మహాలక్ష్మి పథకం ప్రజా పాలన విజయోత్సవాలు, పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందు ప్రియ,మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం చేసినటువంటి పథకాలు, దాంట్లో ముఖ్యమైన పథకం మహాలక్ష్మి పథకం అని అన్నారు అలాగే, మహాలక్ష్మి పథకం తో రోజుకు 45.49 లక్షల నుంచి 58.13 లక్షలకు 27.80 శాతం పెరిగిన మహిళ ప్రయాణికుల సంఖ్య , అలాగే మేడారం జాతర 2024 లో వేల మందికి అమ్మవారి ప్రసాదం పార్సెల్ అందజేత చేయడం జరిగిందని ఆమె తెలియజేశారు. హైదరాబాద్ నుండి శ్రీశైలం వరకు ఏసి బస్సులు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, సుల్తానా సలీం,లడ్డు మొయినుద్దీన్, డిపో మేనేజర్ ఇందిరా, డిప్యూటీ. ఆర్.ఎం,శంకర్,సమీర్ లింగం,కండక్టర్ మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## బాలికల, మహిళల పట్ల హింసను వేధింపులను ముక్త కంఠంతో వ్యతిరేకిద్దాం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఇన్స్ పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐ.యస్.ఆర్ డి) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లింగంపేట్ లో మానవ అక్రమ రవాణ, సామాజిక మాధ్యమల వల్ల ఎదురవుతున్న సమస్యలు, మాదక ద్రవ్యాల వినియోగం, సైబర్ నేరాలు(మోసాలు), బాల్య వివాహాలు, మహిళలపై బాలికలపై జరుగుతున్న హింసలు, వేదింపులు అంశాల పై అవగాహన కల్పించడం జరిగింది. ఐ.యస్.ఆర్.డి స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షురాలు సొలంకి రవళి మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ ఇంకా మహిళలపై దాడులు జరుగుతున్నాయని, ఎప్పుడైతే కుటుంబంలో అన్న చెల్లెళ్ళు గా ఉన్నట్లు సమాజంలో తోటి సోదరి పట్ల అలా వ్యవహరించాలని, తల్లిదండ్రుల పట్ల గౌరవంగా నడుచుకోవడం మంచి నడవడిక పద్ధతులు నేర్చుకున్నట్లు అయితే సమాజంలో మంచి ప్రయోజకులు అవుతారని అదే నడవడికతో పిల్లలు సమాజంలో ఉంటారని తెలిపారు. ముఖ్యంగా ఎప్పుడైతే మహిళలు గౌరవింపబడతారో అప్పుడు సమాజంలోని మహిళలను కూడా గౌరవంగా చూడడం జరుగుతుందని. మహిళల సంరక్షణార్ధం ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన వాటిని సరైన సమయంలో ఉపయోగించక పోతే ఇలాంటి నైతిక విలువలు కోల్పోయి మహిళలపై దాడులకు పాల్పడుతారని తెలిపారు. ఒకప్పుడు మహా నగరాలకు పరిమితం అయిన మాదక ద్రవ్యాల వినియోగం నేడు పట్టణాలకు, మండలాలకు, గ్రామాలకు ఇంటిలోకి వచ్చింది మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థులు, యువత, కుటుంబ సభ్యులు తమ ఉజ్వల భవిష్యత్తును ఇబ్బంది కర పరిస్థితులలో తీసుకెళ్తున్నారు ఈ వ్యసనాల వల్ల కుటుంబాలకు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి భావి భారతం ఆరోగ్య భారత దేశం గా నిర్మిద్దాం అని చెడు అలవాట్లకు వ్యసనాలకు గురి కాకుండా తల్లి దండ్రులు నిరంతరం పిల్లలని పర్యవేక్షించాలని తెలిపారు, సామజిక మాధ్యమాల వినియోగం నేటి పరిస్థితులలో విపరీతంగా పెరిగిపోయింది విద్యార్థులు తెలిసి తెలియని వయస్సులో ఆకర్షణ, ఆనందం, వ్యామోహం లో ఉండి వారి జీవితాలను ఇతర వ్యక్తులకు తాకట్టు పెడుతున్నారు ఎక్కువ సమయం సామాజిక మాధ్యమాల్లో గడపకుండ చదువుపై దృష్టి సారించేల ఉండాలని సూచించారు. బాలికలకు సమస్యలు ఎదురైతే ధైర్యంగా ఎదుర్కోనే విధంగా తల్లిదండ్రులు మనోధైర్యం నింపాలని తెలిపారు. కార్యక్రమంలో ఐ.యస్.ఆర్ డి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు సొలంకి రవళి, ప్రిన్సిపల్ నరేందర్ , ఆధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఫార్మాసిస్ట్ ఆత్మహత్య

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



కాంట్రాక్ట్ ఫార్మసిస్ట్ ఆత్మహత్య చేసుకున్న ఘటన కామారెడ్డి పట్టణంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. పట్టణంలోని భూపుత్రమ్మ కల్యాణ మండపం వద్ద నివసించే శిరీష(28) బిచ్కుందలో కాంటాక్ట్ ఫార్మసిస్ట్ గా పని చేస్తోంది. ఆమెకు ఏడేళ్ల క్రితం వివాహం కాగా ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. రెండేళ్ల క్రితం భర్త బతుకుదెరువు కోసం సౌదీ వెళ్లాడు. కాగా బుధవారం రాత్రి ఆమె రేకుల షెడ్డులో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## కామారెడ్డి ఎమ్మెల్యే అభివృద్ధిపై దృష్టి పెట్టాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఎమ్మెల్యే వెంకట రమణా రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు అన్నారు. గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే కేవీఆర్ రూ.150 కోట్లతో రూపొందించిన తన సొంత మేనిఫెస్టోలో ఎన్ని హామీలు అమలు చేశారో చెప్పాలన్నారు. షబ్బీర్ అలీ అభివృద్ధి పనులకు నిధులు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయిస్తే ఎమ్మెల్యే తానే చేయించానని చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు అశోక్ రెడ్డి, సందీప్, ప్రసాద్, బ్రహ్మానందరెడ్డి, రాజాగౌడ్, గంగాధర్, శ్యామ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఇన్నారం సాగర్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



యువజన కాంగ్రెస్ వేములవాడ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన ఇన్నారం సాగర్ ఎన్నికయ్యాడు రెండు నెలల క్రితం ఆన్లైన్ లో జరిగిన ఎన్నికలకు సంబంధించిన ఫలితాలు బుధవారం వెలువడగా సాగర్ తన సమీప ప్రత్యర్థిలపై భారీ మెజారిటీతో విజయం సాధించాడు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన యువకులకు ధన్యవాదాలు తెలిపాడు. ముఖ్యంగా తన గెలుపులో కీలక పాత్ర పోషించి తన నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇదిలా ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన సాగర్ కు నియోజకవర్గ వ్యాప్తంగా అభినందనలు ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## చౌక ధరల దుకాణం డీలర్ల నియామకానికి అర్హత కలిగిన అభ్యర్థులకు ఆహ్వానం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ రెవెన్యూ డివిజన్ పరిది లోని వేములవాడ అర్బన్ వేములవాడ రూరల్ చందుర్తి కోనరావుపేట మరియు బోయిన్ పల్లి మండలాలలో గల చౌక ధరల దుకాణం డీలర్ల నియామకానికి అర్హత కలిగిన అభ్యర్థు లకు తెలియ పరచునది ఏమనగా వేములవాడ డివిజన్ పరిదిలోని ఈ దిగువ మండలం లో రాజీనామా చేసినందున/ తొలగించినందున / కొత్తగా మంజూరు చేసినందున చౌక ధరల దుకాణం ఖాళీలు ఏర్పడినవి. కావున దిగువ చూపబడిన అనుసూచి లోని (పట్టిక లోని) చౌక ధరల దుకాణం డీలర్ల ఖాళీలను భర్తీ చేయుటకు నిర్ణయించనై నది.క్రమసంఖ్య
మండలం పేరు
చౌక ధరల దుకాణం నెంబరు గ్రామం పేరు
రిజర్వేషన్ వేములవాడ రూరల్ 3912004
నమిలిగుండ పల్లి
ఓసి ఉమెన్ వేములవాడ రూరల్ 3912006
చెక్కపల్లి ఎస్సీ (ఉమెన్)
వేములవాడ రూరల్
3912015
జయవరం ఓసి
వేములవాడ రూరల్
3912017 అచ్చన్నపల్లి ఎస్ఇబీసీ- ఏ ఉమెన్ చందుర్తి
3902005
అనంతపల్లి ఓసి
చందుర్తి 3902009
కిష్టంపేట వి హెచ్ ( ఉమెన్) చందుర్తి
3902015
లింగం పేట్ ఎస్సీ
కొనరావు పేట్
3905034 అజమీర తండా ఆమ్లెట్ వట్టిమల్లా ఎస్టి (ఉమెన్) చందుర్తి
3902003 చందుర్తి ఈడబ్ల్యూఎస్
చందుర్తి 3902021
నర్సింగ పూర్
ఎస్ఇబీసీ- బి (ఉమెన్) వేములవాడ అర్బన్
3911025 చీర్లవంచ ఆర్%డ%ఆర్ కాలని
ఓసి కొనరావు పేట్ 3905033
కొనరావుపేట్ ఓసి ఉమెన్ 3905014 నిమ్మపల్లి ఓసి/ఎక్స్ సర్
నిమ్మపల్లి ఎస్ఇబీసీ- సి గోవిందరావుపేట్ ఎస్టి బోయిన్ పల్లి రత్నంపేట్ ఎస్సీ ఈ దిగువ పేర్కొన బడిన అర్హతలు గల అభ్యర్థులు తేది 04 డిసెంబర్ 2024 నుండి తేది 18డిసెంబర్ 2024 రోజులలో పని దినములో వారి ధరఖస్తూ లను ఉ.11 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు అర్జీలను వ్యక్తిగతముగా సంబంధిత మండల తహాశీల్దార్ కార్యాలయము లో దాఖలు చేయవలెను. గడువు ముగిసిన తదుపరి అందిన అర్జీలు తీసుకోనబడవు మరియు దరఖస్తూల గుర్తింపు నిమిత్తం (2) పాస్ పోర్ట్ సైజ్ ఫోటో లను అతికించి సంబంధిత తహాశీల్దార్ సంతకముతో దృవీకరింప చేయవలేను. ధరకాస్తూ వెంబడి నివాసం కులము పుట్టిన తేది విధ్యార్హత సూచించు దృవపత్రములను జత పరచవలయును.
అభ్యర్థి ప్రకటన తేది అనగా 04 డిసెంబర్2024 నాటికి 18 సం నిండి 40 సంవత్సరాల లోపు వయస్సు కలిగి వుండవలయును. అభ్యర్థి 10 వ తరగతి ఉత్తీర్ణులై ఉండవలయును 2ఏ) దరఖస్తూ దారులు ఆ గ్రామ నివాసి అయి ఉండవలయును
అభ్యర్థి నియామకానికి ప్రకటించిన చౌక ధరల దుకాణము యొక్క గ్రామ నివాసి అయి ఉండవలయును అభ్యర్థి సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ పంచాయితీ సభ్యులు పిఏసిఎస్ డైరెక్టర్ నీటి తీరువ సంఘం అధ్యక్షులు మండల పరిషత్ అధ్యక్షులు సభ్యులు గాని పురపాల సంఘం అధ్యక్షులు కౌన్సిలర్లు ఇతర ప్రజా జీవితాలతో సంభంధం కలిగి యున్న పదవులలో ఉండరాదు అభ్యర్థి ప్రభుత్వ ఉద్యోగములకు ముఖ్యంగా రెవెన్యూ శాఖ పౌరసరఫరా శాఖలో నిత్యావసర వస్తువుల సంస్థ లలో ఉద్యోగము చేయు వారికి సంభంధం ఉండరాదు మరియు వ్యక్తి గత వ్యాపారములతో పరోక్షముగా సంబంధం కలిగి వుండరాదు.
అభ్యర్థి ఆరోగ్యవంతుడై ఉండి ఎలాంటి అవలక్షణములు కలిగి ఉండరాదు సాధారణ ఆర్థిక స్థోమత కలిగి ఉండవలెను అభ్యర్థి ఇంతకు పూర్వము నిత్యావసర సరుకుల చట్టం కింద గాని లేదా ఏమైనా క్రిమినల్ కేసులలో గాని ఉండరాదు మరియు ఇంతకు పూర్వం చౌకధరల డీలర్గా పని చేసి నేరారోపనలు నిరూపణ అయి తొలగించబడి ఉండరాదు.
అభ్యర్థి ఒకవేళ డీలరుగా నియామకం అయిన చో (5 ) సంవత్సరములు తప్పని సరిగా డిలరు గా పని చేయవలయును. అభ్యర్థి పేరు తండ్రి పేరు చిరునామా కులము పుట్టినతేది వికలాంగు లైనచో అట్టి దృవీకరణ పత్రము విద్యార్హతలు జతపరచవలయును.
అభ్యర్థి ఆర్థిక స్థోమతను సూచించు పత్రములు సమర్పించవలెను.
సంబందిత దుకాణం నడుపుటకు కేటాయించిన ప్రత్యేక వసతి సదుపాయ%శీ% చిరునామా తదితర వివరములు జత పర్చవలెను చౌకధరల దుకాణం డీలరు గా నియామకం




కాబడిన స్త్రీ లు వివాహితులై గ్రామంతరం వెళ్ళినచో డీలర్ పదవి త్యజించవలసి ఉండును.
చౌకదరల దుకాణం డీలరు స్వయముగా దుకాణం నిర్వహించవలసియుండును చౌకదరల దుకాణం డీలరు అట్టి దుకాణమును ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారము నిర్వహించవలసి యుండును నిర్ణీత సమయములో దాఖలు చేయని అర్జీలు స్వీకరించబడవు వ్రాత పరీక్ష తేది 29 న డిసెంబర్ 2024 ఆదివారం రోజున ఉదయం 11.00 గంటల నుండి మద్యాహ్నం 1.00 గంటల వరకు నిర్దేశిత పాఠశాలలో కాలేజి కేంద్రాలలో నిర్వహించబడును. సంభదిత అభ్యర్డులు ఆ రోజు పరీక్ష కేంద్రమునకు ఒక గంట ముందు రావలెను. ఆలస్యముగా వచ్చిన అభ్యర్డు లకు ప్రవేశం ఉండదు పరీక్ష కేంద్రం వివరాలు హాల్ టికెట్ ద్వారా తెలుప బడును వ్రాత పరీక్ష 80 మార్కులకు గాను ఉండును ఇందులో జనరల్ నాలెడ్జ అర్థమెటిక్ కలిపి పరీక్ష నిర్వహించబడును 80 మార్కులకు గాను కనీసం 32 మార్కులు సాదించిన వారు ఇంటర్వ్యూకు పిలువబడతారు. ఇంటర్వ్యూకు(20 )మార్కులు ఉంటాయి. ఇంటర్వ్యూకు 1:5అభ్యర్థులనుపిలవడం జరుగుతుంది.
ధరఖాస్తు ఫారమునకు రూ. 100 /- చెల్లించి తహశీల్దార్ కార్యాలయము నుండి పొందిన ధరఖాస్తు ఫారములను మాత్రమే సమర్పించవలయును. జిరాక్స్ ఫారములు అనుమతించబడవు.
అభ్యర్థి 1 నుండి 15 వరకు సూచించిన నిబంధనలకు సంభంధించిన పత్రములన్నియు సంబందిత మండల తహాశీల్దార్లు చే దృవీకరించబడి. ఉండవలయును. అభ్యర్డులు తమ ధరకాస్తూలనుస్వయముగా వ్రాసి సంభందిత జత పత్రుల యుక్తంగా తమ అర్జీలను వ్యక్తి గతంగా సంబంధిత మండల తహాశీల్దార్ల కార్యాలయములో దాఖలు చేయవలయును.